తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ బుధవారం, 19 జూన్ 2024 పేజీల్-12

## యాదాద్రిలో గిరిప్రదక్షిణం

### విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో భక్తుల ప్రదక్షిణం



యాదగిరిగుట్ట, జూన్ 18: పంచనారసింహ క్షేత్రంమైన యాదగిరి గుట్టలో మంగళవారం సామూహిక గిరి ప్రదక్షిణం ప్రారంభమైంది. అరుణా చలం, సింహాచలం తరహాలో ఇక్కడ ఇకపై సామూహిక గిరి ప్రదక్షిణను నిర్వహించనున్నారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున చేపట్టిన ఈ సామూహిక గిరిప్రదక్షిణలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు దాదాపుగా 5 వేల మంది భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం కాలినడకన కొండపైకి చేరుకుని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని

మిగతా 2లో..



# స్మార్ట్‌సిటీ పనుల్లో
# అవకతవకలు

### ఎవరినీ వదిలేది లేదన్న మంత్రి పొన్నం

### కరీంనగర్ మున్సిపాలిటీపై సమీక్షా సమావేశం

కరీంనగర్,జూన్18: బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ పెద్దలు కరీంనగర్ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ఇక్కడ కేబుల్ బ్రిడ్జి ఎందుకు నిర్మించారో అందరికీ తెలుసు అని వివరించారు. లండన్ అందాలని ఆగం చేశారని విరుచుకుపడ్డారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు జరిగాయని గుర్తుచేశారు. జంక్షన్ల పేరుతో అంచనాలు పెంచారని వివరించారు. గతంలో జరిగిన తప్పుల గురించి ఆరా తీస్తున్నామని వెల్లడించారు. విజిలెన్స్ విచారణ జరుగుతోందని.. నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి చేసిన ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి హెచ్చరించారు. తమ ప్రభుత్వం తీసుకునే చర్యలతో మరొకరు తప్పు చేయాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని వివరించారు. కరీంనగర్ అభివృద్ధి తమకు ముఖ్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. డెవలప్ మెంట్ విషయంలో రాజకీయాలకు తావులేదని తేల్చి చెప్పారు. కరీంనగర్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశం జరిగింది.. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను నివేదిక తెప్పించుకోవాలని కోరడం జరిగింది.. ఇంజనీరింగ్ విభాగం ,సిఎం అసురెన్స్ ద్వారా 80 పనుల్లో

మిగతా 2లో..

## ప్రజాస్వామ్యంలో విపక్షం బలంగా ఉండాలి

### బిఆర్ఎస్ సమర్థ ప్రతిపక్షంగా వ్యవహరించాలి: కూనంనేని

యాదగిరిగుట్ట,జూన్18: ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బలంగా ఉంటేనే పాలన సక్రమంగా ఉంటుందని కొత్తగూడెం ఎమ్మెల్యే,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. విపక్షం బలంగా ఉండాలని సిపిఐ బలంగా కోరుకుంటుందని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ తనవంతుగా విపక్ష పాత్రను సమర్ధంగా నిర్వహించాల్సి ఉందని కూనంనేని సాంబశివరావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బతికే ఉండాలని వ్యాఖ్యానించారు. యాదగిరిగుట్టలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని కాపాడుకునేందుకు కేసీఆర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పార్టీల సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగించాలని కోరారు. ప్రభుత్వంలో భాగమైనా ఉద్యమాలు, పోరాటాలు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వ్యక్తి కాదని, పదవి కోసం దిగజారే వ్యక్తి అని కూనంనేని విమర్శించారు. దేశంలో

మిగతా 2లో..

# వైద్య-శాఖలో ప్రక్షాళన
# మొదలైంది

- ఒకటి రెండు ఏళ్లలో స్థిరమైన మార్పులు
- ప్రతి 35 కిలోమీటరు కి ఒక ట్రామ సెంటర్
- కొత్తగా 75 ట్రమా కేర్ సెంటర్లు ఏర్పాటు
- ప్రభుత్వ ఆస్పత్రులకు డయగ్నోస్టిక్ సెంటర్ల అనుసంధానం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి



హైదరాబాద్,జూన్18: వైద్య శాఖలో ప్రక్షాళన మొదలైందని, ఒకటి రెండు ఏళ్లలో స్థిరమైన మార్పులు కనిపిస్తాయన్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఅర్ కిట్ లో మార్పులు.. ప్రతి 35 కిలోమీటరు కి ఒక ట్రామ సెంటర్, కొత్తగా 75 ట్రమా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డయగ్నోస్టిక్ సెంటర్లు ప్రభుత్వ ఆస్పత్రులకు

మిగతా 2లో..

## స్మార్ట్‌సిటీ పనుల్లో
# అవకతవకలు

మొదటిపేజీ తరువాయి..

జరిగినటువంటి పనులకు సంబంధించినవి ,ఇంకా ప్రారంభం కానీ పనులు ఒకటే పని కింద 37 కోట్ల ప్రతిపాదన చేసినటువంటి పనుల పై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై ఎగ్జ్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుండి ఆబ్జర్వ్ చేయాలని చెప్పడం జరిగింది.. స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక అంశాలు ఉన్నాయి..పట్టణంలో 22 వై÷ హాట్ స్పాట్ లు ఉన్నాయి అవి



ప్రజలకు తెలిసేల్ చేయాలన్నారు. టెక్నాలజీ కాంపోనెంట్ కింద 98 కోట్లతో కమాండ్ కంట్రోల్ నుండి 700 సీసీ కెమెరాలు పెట్టడం ,ఆడియోసౌండ్ సిస్టం , టెలివిజన్ ప్రసంటేశన్ ,సెన్సిటివ్ ప్రాంతాల్లో అలారం లాంటి ఏర్పాటు కోసం కేటాయించడం జరిగింది.. సాంకేతికంగా భవిష్యత్ లో ప్రజలు ఉపగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరైనా పేదల భూమిని ఆక్రమించి ఉంటే స్వేచ్ఛగా పిర్యాదు చేసుకోవచ్చు అని చెప్పాం.. ఇది ప్రజాస్వామిక ప్రభుత్వం అక్రమ దారులు ఎవరున్నా చర్యలు ఉంటాయి .అందులో రాజకీయ జోక్యం ఉండకుండా వాతావరణం క్రియేట్ చేశాం..దాని ఫలితాలు కూడా చూశాం..ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించుకొని అనధికారిక అధికారిక దుర్వినియోగం ద్వారా పర్మిషన్ తీసుకుని భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం.. రెవెన్యూ శాఖ తరుపున ఆర్డీవో గారు ప్రభుత్వ భూముల్లో భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం..సాంకేతికపరమైన భూమి ప్రభుత్వం అని చెప్పేలా సర్టిఫికెట్ తీసుకొని తరువాత చర్యలు తీసుకోవాలి..అనుమతులు లేని భవన నిర్మాణాల పై సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వం తరుపున జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు.. ఇచ్చారు. శానిటేషన్ లో వెహికిల్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితర అంశాల పై చర్చించడం జరిగింది.. జిల్లా కలెక్టర్ వచ్చే వారం నుండి ప్రతి వారం ఒక విభాగం పై సమీక్ష జరపాలని కోరడం జరిగింది..మున్సిపల్ పనుల్లో పని చేసిన వారు ప్రాధాన్యత ప్రకారం బిల్లులు చెల్లించేలా ఫస్ట్ కం ఫస్ట్ రికార్డు ప్రకారం బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక పద్ధతి ప్రకారం బిల్లులు కేటాయింపు జరుగుతుంది.. నిరంతంగా టాస్క్ ఫోర్స్ సిస్టం ని ఏర్పాటు చేసుకొని మున్సిపల్ కి సంబంధించి ప్రజల గ్రీవెన్స్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఎవరైనా మున్సిపల్ సమస్యలను పరిష్కారం చేసుకునేలా ఉండాలని మంత్రి పొన్నం సూచించారు. వడ్డీలేని రుణాలు 1700 సంఘాలకు ఆన్‌లైన్ లో ట్రాన్సఫర్ చేయబడ్డాయి.. పట్టణంలో మహిళా శక్తిని బలోపేతం చేస్తాం..భవిష్యత్ లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మానేరు రివర్ ఫ్రంట్ పేజ్ 1 లో 72 శాతం పనులు పూర్తయ్యాయి.. ఫేజ్ 2 పనులో డ్రైనేజీ సిస్టం ఇంక్లూడ్ చేయడం జరిగింది త్వరగా ప్రారంభించాలి..టూరిజం ప్రాజెక్ట్ ద్వారా అభివృద్ధి చేయాలి.గతంలో 100 కోట్లు నిధులు విడుదల చేశారు.. 30 కోట్లు నిధులు మాత్రమే శాంక్షన్ అయ్యాయి. 5 కోట్లు ఖర్చు అయ్యాయని నివేదిక ఇచ్చారు..త్వరగా ఆ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా ముందుకు తీసుకుపోతున్నాం..స్మార్ట్ సిటీ లో భాగంగా ఇందిరా చౌక్ లో కోటి 30 లక్షల బిల్లు ఉంటే 50 లక్షలు అదనంగా ఖర్చు చేశామన్నారు.. అధికారికంగా అనుమతులు తీసుకొని నిర్మించబడ్డ వాటిపై విజిలెన్స్ ఎంక్వరి జరుగుతుంది.. త్వరలోనే అడిషనల్ కలెక్టర్ నేతృత్వంలో విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతుంది..తప్పుల దొర్లుతున్న వద్ద చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.

గతంలో పట్టణంలో పోలిసులు ,రెవెన్యూ ,మున్సిపల్ ఫ్రీ సిగ్నల్ లాగ ఉండాలని అనుకున్నాంతరువాత సిగ్నల్ లు ఏర్పాటు చేశారు . అయినప్పటికీ 6 ప్రాంతాల్లో మాత్రమే సిగ్నల్ నడుస్తున్నాయి.. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర కార్పోరేషన్ లలో ఓ విధాన పరమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది.. మున్సిపల్ పరిణితి ,పని విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తము. పట్టణంలో ఏ తప్పు జరిగిన పై వాళ్ల దృష్టికి తీసుకురండి..ఇంజనీరింగ్ ,టౌన్ ఎ÷-లానింగ్, శానిటేషన్ ,డ్రింకింగ్ , మహిళా సంఘాల బలోపేతం ,రెవెన్యూ లో ఆదాయం తక్కువ అవుతుంది ఖర్చు ఎక్కువ అవుతుంది.. పెద్ద పెద్ద సంస్థల నుండి వ్యవస్థల నుండి రావాల్సిన పన్నులు వసూలు చేయాలని కోరారు. చాలా కాలంగా పని చేస్తున్న వారందరిపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాము..తప్పు చేసిన అధికారులపై చర్యలు తప్పవు.. విజిలెన్స్ విచారణ జరుగుతుంది.. సిఎం అస్యూరెన్స్ కింద 132కోట్లు శాంక్షన్ అయ్యాయి.. 60 కోట్ల పనులు పూర్తయ్యాయి..కొన్ని పెండింగ్ ఉన్నాయి .ప్రభుత్వాలు మారగానే పద్ధతులు మారవు..గతం కన్నా ఎక్కువ నిధులే తీసుకొస్తాం..కేబుల్ బ్రిడ్జి ఎందుకు వచ్చిందో ఎన్ని వాహనాలు ప్రయాణం చేస్తున్నాయో మీకు తెలుసు..అర్బన్ ట్రాఫిక్ విధానంపై సమీక్షా చేస్తాం..రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్యలు చేపడతాం..హాస్పటల్ మిద త్వరలోనే రివ్యూ ఉంది..వర్ష కాలం వస్తుండడంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి..మున్సిపల్ గౌరవం పెరగడానికి ఎవరు ఎలాంటి సలహాలు అయినా ఇవ్వచ్చని మంత్రి అన్నారు. కలెక్టర్ తదితర అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై, బిఆర్ఎస్‌పై
# బురదజల్లే యత్నం

మేయిన్ పేజీ తరువాయి..

అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తెలివి తక్కువతనం, మూర్ఖత్వంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయాలని బీజేపీకు తొందరగా ఉన్నట్లుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ వేరు కాదని... సీఎం రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కలిసి పని చేస్తున్నారని ఐదేళ్లుగా చెబుతున్నామని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం చేశారు. కేసీఆర్ తన లేఖలో అన్ని అంశాలను స్పష్టంగా వివరించారు, ప్రజలకు అన్ని విషయాలు స్పష్టంగా అర్థమయ్యాయి. కమిషన్‌కు ఎలాంటి ముందస్తు అభిప్రాయాలు ఉండరాదు. దురదృష్టవశాత్తూ కమిషన్ తన ఉద్దేశాన్ని ముందే బయట పెట్టింది. వాస్తవానికి జస్టిస్ నరసింహారెడ్డి విచారణకు అంగీకరించి ఉండాల్సింది కాదు. కేసీఆర్ విషయంలో ఏమీ తేల్చలేమని చెప్పి... రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు లీకులు ఇచ్చింది. ఛత్తీస్‌ఘఢ్ ఒప్పందంతో రూ. 6000 కోట్ల నష్టం కాదు.. అంతకు మించి లాభం జరిగింది. లీకులను సమర్థించేలా కొందరితో ఈ రోజు మాట్లాడించారు. 17 వేల మిలియన్ యూనిట్లు తీసుకొని ఛత్తీస్‌ఘఢ్‌కు రూ.7000 కోట్లు చెల్లిస్తే రూ.6000 కోట్ల దుర్వినియోగం ఎలా అవుతుంది?. ఛత్తీస్‌ఘఢ్‌కు సరిపడా విద్యుత్ ఇవ్వకపోవడంతో ఎక్కువ ధరకు కొన్నారు. నష్టం జరిగిందని ఇప్పుడు అంటున్నారు. మరి ఛత్తీస్‌గఢ్ ఒప్పందం లేకపోతే 17 వేల మిలియన్ యూనిట్లకు 17 వేల కోట్లు కట్టాల్సి వచ్చేదని జగదీష్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతం నుంచి కరెంట్ తీసుకోకుండా కేసీఆర్ ఫెయిల్ అయితే మళ్లీ సమైక్య రాష్ట్రంలో కలపాలన్నది వీరు కుట్ర. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే... తెలంగాణ లేకుండా చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు, పదవుల్లో ప్రతి అక్షరంలో కేసీఆర్ పేరు ఉంది. కేసీఆర్‌కు మసి పూయాలన్న చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు మీడియా సమావేశం పెట్టి చెప్పలేదు?. దొంగలుగా చీకట్లో ముసుగులు వేసుకొని ఎందుకు వ్యవహరిస్తున్నారు. రూ. 6000 కోట్ల నష్టం అన్న కథనాల్లో ప్రతి అక్షరం అబద్ధమే. అవినీతి జరిగితే రమ–ణ్‌సింగ్, కాంగ్రెస్ సీఎంలకు ఇచ్చారా? నల్గొండ జిల్లాలో విద్యుత్ కేంద్రం ఎందుకు పెట్టారని ఎవరైనా ప్రశ్నిస్తే ఖబర్దార్. నల్గొండ జిల్లా తెలంగాణలో లేదా కోదండరాంకి నల్గొండ కనిపించడం లేదా నల్గొండ జిల్లా దద్దమ్మ నేతలు నాటి లాగే ఇప్పుడు కూడా నోరెత్తకుండా వ్యవహరిస్తున్నారు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు‘ అని జగదీష్ రెడ్డి మండిపడ్డారు. నాడు ఛత్తీస్‌గఢ్ నుంచి రూ.3.90కి యూనిట్ విద్యుత్ కొనకముందు జజ్జర్ నుంచి రూ. 17 రూపాయలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసే వాళ్లం. టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం సూటిగా సమాధానం చెప్పాలి, డొంక తిరుగుడుగా మాట్లాడొద్దు. దొంగలతో చేతులు కలిపి ఉన్న ఈర్ష్యను చాటుకుంటున్నారు. హైదరాబాద్‌లో గతంలో విద్యుత్ కోతలతో లక్షల జనరేటర్లతో వచ్చిన శబ్ద, వాయు కాలుష్యం ఎంత? ఎంత మంది క్యాన్సర్ బారిన పడి ఉంటారు. మణుగూరు విద్యుత్‌తో హైదరాబాద్‌లో కోతలు పోయి జనరేటర్లు బంద్ కావడం వల్ల ఎంత మేలు జరిగిందో ప్రజలు ఆలోచించుకోవాలి. తమకు పెట్టిన ఖర్చు కంటే తక్కువ ఆదాయం వచ్చిందని ఛత్తీస్‌ఘఢ్ అంటుంటే కేసీఆర్ తెలంగాణకు ఎలా అన్యాయం చేశారు..? గతంలో యాదాద్రి విద్యుత్ కేంద్రం బంద్ చేయిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి... రోషం ఉంటే ప్రారంభోత్సవానికి పోకూడదు. కోదండరాం చిన్న పదవి కోసం ఆశ పడి దొంగలకు మద్దతు పలుకుతున్నారు. ఎమ్మెల్సీ పదవి కోసం కోదండరాం పాకులాడుతున్నారని జగదీష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యాదాద్రిలో గిరిప్రదక్షిణం

మొదటిపేజీ తరువాయి..

దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గిరిప్రదక్షిణ చేసిన భక్తులకు ఆలయ ఆఫీసర్లు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఉదయం 5:45 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద ఆలయ ఈవో భాస్కర్ రావుతో కలిసి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేసి సామూహిక గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులతో కలిసి కొండ చుట్టూ దాదాపుగా రెండున్నర కిలోమీటర్లు గిరిప్రదక్షిణ చేసి తిరిగి వైకుంఠ ద్వారం వద్ద ముగించారు. అనంతరం స్వామివారి పాదాల చెంత కొబ్బరికాయలు కొట్టి.. కొండపైకి వెళ్లి నారసింహుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సామూహిక గిరిప్రదక్షిణలోఆలయ ఏఈవోలు, సూపరింటెండెంట్లు, అన్ని విభాగాల ఆలయ ఆఫీసర్లు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కాగా సామూహిక గిరిప్రదక్షిణ కోసం.. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేసి లైటింగ్ సదుపాయం కల్పించారు. గిరిప్రదక్షిణ మార్గానికి మరమ్మత్తులు చేసి భక్తులు ఈజీగా నడిచే విధంగా గిరిప్రదక్షిణ మార్గాన్ని రెడీ చేశారు.



## వైద్య‌శాఖలో ప్రక్షాళన
# మొదలైంది

మొదటిపేజీ తరువాయి..

లింక్ చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. 3 రకాల టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయబోతున్నామని, ప్రైవేటు ఆస్పత్రుల పర్యవేక్షణ ( క్లినికల్ ఎస్టాబ్లిష్ ) అని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్మా మెడికల్ కోసం (డ్రగ్స్ నియంత్రణ ) ఫుడ్ క్వాలిటీ కోసమని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కోసం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రాంతాల వారీగా సర్వే చేయకుండా అవసరం లేకుండా ఇచ్చారని, మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్లు కూడా దొరకని పరిస్థితి అని ఆయన అన్నారు. మెడికల్ ప్రొఫెషన్ స్లో గా పెరగాలన్నారు. కేసీఆరే డాక్టర్ అయ్యాడు%ౌ% కేసీఆరే ఇంజనీర్ అయ్యాడని ఆయన సెటైర్లు వేశారు. కరోనా కు పారాసిటామాల్ అన్నారు.. కాళేశ్వరం ఆయన్నే డిజైన్ చేశారన్నారు. హైదరాబాద్ లో 4 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల కోసం 9 వేల కోట్ల రూపాయలు లోన్ రూపంలో తీసేసుకున్నారని, 21 అంతస్తుల నుంచి 14 అంతస్తులకు తగ్గించామన్నారు దామోదర రాజనర్సింహ. వైద్య రంగంలో రెగ్యులేటరీ పవర్స్ అమలు చేద్దామన్నారు దామోదర రాజనర్సింహ. గత ప్రభుత్వ తీరుపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శలు తెలిపారు. సిద్దిపేట ఆస్పత్రిపై దృష్టి పెట్టి.. ఉస్మానియా ఆస్పత్రిని పట్టించుకోలేదని, పదేళ్లు పాలించి కనీసం ఉస్మానియా ఆస్పత్రిని కొత్తగా కట్టలేదన్నారు. సిటికి పక్కనే ఉన్న మహేశ్వరంలో మెడికల్ కాలేజీ ఎందుకు ఇచ్చారో తెలియదన్నారు దామోదర రాజనర్సింహ. ఇంజనీరింగ్ కాలేజీల మాదిరిగా మెడికల్ కాలేజీలు కుప్పకూలిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు.

# ప్రజాస్వామ్యంలో విపక్షం బలంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

400 సీట్ల వస్తాయని చెప్పిన ఆయనకు ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పారని, అధికారం కోల్పోయే దశకు బీజేపీ పార్టీ చేరిందని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ ఆ పార్టీ సిద్ధాంతాలను మరిచాయని, ఇతర పార్టీ నాయకులను చేర్చుకొని అధికారంలోకి వచ్చాయని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ మాదిరిగా అధికార దాహంతో సీపీఐ పార్టీ ఉండబోదని, సమాజాన్ని చైతన్య పరిచేది సీపీఐ మాత్రమేనని తెలిపారు.

# తెలంగాణ బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కే కేటాయించాలి

– వేలం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలి
– ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్



**గోదావరిఖని , జూన్ 18 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలోని నాలుగు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ డిమాండ్ చేశారు.మంగళ వారం ఆర్ జి వన్ ఓసిపి 5 లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ తెలంగాణ లో బొగ్గు బ్లాక్ లను కేంద్ర ప్రభుత్వం వేలం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని, సింగరేణి కి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం తో పాటు కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సూచించారు . మంగళవారం ఆర్ జీవన్ ఓసిపి 5 లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో గనులను వేలం వేస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విధంగా ప్రకటన చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఎన్నికల ముందు సింగరేణి ని ప్రైవేటీకరణ చేయమని, గనులను వేలం వేయమని చెప్పిన మోడీ ప్రభుత్వం, ఎన్నికలు కాగానే తెలంగాణ లో ఉన్న గనులను వేలం వేస్తామని ప్రకటన చేయడం సింగరేణి కార్మికులను, రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని మండి పడ్డారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులను వేలం వేయకుండా కంపెనీకే ఇవ్వాలని 2015 నుండి తమ యూనియన్ పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులను వేలం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని సింగరేణి కి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి కి కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజ్ కుమార్ హెచ్చరించారు.సింగరేణి కార్మికులకు ఏఐటియుసి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పోరాటాలు చేసి సాధిస్తామని ఆయన అన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం వల్ల కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిష్కరించే విధంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తున్నామని తెలిపారు. గుర్తింపు పత్రం ఇవ్వాలని యాజమాన్యం ను అడిగితే వారం రోజుల లోపు ఇచ్చేందుకు యాజమాన్యం చర్యలు ప్రారంబించిందని ఆయన తెలిపారు.భవిష్యత్తులో సంస్థ అభివృద్ధి చెందాలంటే, కార్మికుల మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు అవసరమని, పాత గనులు 2035 లో మూతపడుతాయన్నారు. గుర్తింపు పత్రం ఇవ్వనప్పటికి కార్మికుల కు ఇచ్చిన హామీల ప్రకారం గుర్తింపు కార్మిక సంఘం గా ఈ ఐదు నెలల కాలంలో డిపెండెంట్ ల వయసు 35 నుంచి 40 సంవత్సరాల పెంపుకు కృషి చేశామన్నారు.బ్యాంకు లలో ఇంటి ఋణం తీసుకుంటే వడ్డీ పొందేందుకు ఆంక్షలు తొలగించామన్నారు. కార్పొరేట్ శాలరీ ఎక్కౌంట్ ద్వారా దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.కోటి ఎక్స్ గ్రేషియా ను బ్యాంకు ల ద్వారా చెల్లించేందుకు ఒప్పందం చేశామని,రామగుండం లో కార్మికుల కుటుంబాలకు శుద్ధి చేసిన తాగు నీరు అందించేందుకు రూ.20 కోట్లతో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ లను ఏర్పాటు చేయించామని,మెడికల్ అన్ ఫిట్ ఐన సూపర్వైజర్ స్టాఫ్ కి సూటబుల్ జాబ్ ఇవ్వడం, గుర్తింపు పత్రం రాగానే కార్మికుల సమస్యల పై స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు ఏర్పాటు చేయించి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. సింగరేణి లో పాత యంత్రాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొన్న సింగరేణి సిబ్బంది కి ఓ.డి మస్టర్ లు ఇవ్వాలని,సి అండ్ ఎం డి ని కోరగా ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు వెల్లడించారు. యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, బలుసు రవి, చంద తిరుపతి,సత్యనారాయణ, చీకటి అంజయ్య, భక్తి శ్రీనివాస్, పెద్దెల్లి శంకర్, బండి మల్లేశ్, అంజయ్య, ఏవిఎస్ ప్రకాశ్ పాల్గొన్నారు.

# కోతకు గురైన తనుగుల అంకుషావలి చెరువు కట్ట

– పట్టించుకోని అధికారులు – ఆందోళనలో రైతన్నలు



**జమ్మికుంట, జూన్18( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండలం లోని తనుగుల గ్రామ అంకుశావళి చెరువు కట్ట గత సంవత్సరం కోతకు గురైంది. కట్ట అక్కడక్కడ నెర్రెలు బారింది. గత వర్షాకాలంలో చెరువు పూర్తిగా నిండి కట్ట పైనుండి నీళ్లు రావడంతో కట్ట తెగి చెరువు ఆయకట్టుతో సంబంధం ఉన్న సుమారు 800 ఎకరాల పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని, తనుగుల , గంద్రపల్లి, శంభునిపల్లి, పాపక్కపల్లి, గోపాలపూర్, వావిలాల గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన చెందారు. కానీ పరిస్థితి ఇలా ఉంటే సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం వర్షా కాలంలో చెరువులోకి నీరు చేరితే కట్ట తెగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు రైతులు పలుమార్లు విన్నవించుకున్నా చెరువు కట్టకు మరమ్మతులు చేస్తామని చెప్పిన పనులు జరగడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ఈ వర్షాకాలం లో చెరువు లోకి నీరు చేరితే కట్ట తెగి పొలాలన్ని కోతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చెరువు కట్టకు మరమ్మతులు చేసి కట్ట కోతకు గురికాకుండా చూడాలని ఆయా గ్రామాల రైతులు,ప్రజలు కోరుతున్నారు...



## కరీంనగర్ కార్పొరేషన్‌లో చేపట్టిన

# స్మార్ట్ సిటీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

– రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు
– పారదర్శకంగా, జవాబు దారీ తనంతో
పని చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని సూచించారు
– రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. స్మార్ట్ సిటీ పనులు, శానిటేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, పన్నుల వసూలు, తాగునీటి సరఫరా, పలు అంశాలపై మంత్రి రివ్యూ చేశారు. ఒక్కొక్క శాఖపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొన్నిచోట్ల స్మార్ట్ సిటీ పనులపై అదనపు కలెక్టర్ నేతృత్వంలో విజిలెన్స్ విచారణ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. డంప్ యార్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కార మార్గం అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఏండ్ల నాటి నుంచి ఈ సమస్య ఉత్పన్నం అవుతున్నదని దీనికి పరిష్కార మార్గం చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి వివరాలు సేకరిం చాలని సూచించారు. అదేవిధంగా సొంత జాగాలో అనుమతి లేకుండా భవన నిర్మాణాలు చేపట్టిన వివరాలు సేకరించాలని ఆదేశించారు. వీటిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా చేపట్టే నిర్మాణాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. టౌన్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఏదైనా తప్పు జరిగితే మీరే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అన్నారు ప్రజాధనాన్ని వృధా చేయవద్దని ప్రతి పనిని నాణ్యతతో చేపట్టాలని, ప్రజలకు ప్రయోజనం కలిగేలా చూడాలని సూచించారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత క్రమ పద్ధతిలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని పేర్కొన్నారు. పనులు పూర్తి చేయని వారికి బిల్లులు చెల్లించే పద్ధతికి స్వస్తి పలకాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పెద్దపెద్ద సంస్థలు, మాల్స్ నిర్వాహకుల నుంచి ఎప్పటికప్పుడు పన్నులు వసూలు చేయాలని తెలిపారు. జనరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులపై అధికారులు రీ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. మానేరు రివర్ రెంట్ పనులను వేగవంతంగా చేపట్టి సత్వరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 73 శాతం పనులు కంప్లీట్ అయ్యాయని తెలిపారు. స్మార్ట్ సిటీ లో భాగంగా 22 వైఫై హాట్స్పాట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని, ప్రజలు ఉపయోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వన్ టౌన్ ఎదురుగా మాజీ ఎంపీ జువ్వాడి చొక్కా రావు విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతివారం కార్పొరేషన్ సంబంధించిన ప్రతి విభాగంపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. దీనివల్ల మున్సిపల్ కార్పొరేషన్ లో పాలనపై జవాబుదారీ తనం పెరుగుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు పనితీరును మరింత మెరుగుపరు చుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు మేమున్నామని భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్వసక్తి మహిళలను కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను దర్శించిన ఏసీపీ



**జమ్మికుంట, జూన్18( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండలంలోని బిజిగిర్ షరీఫ్ లోని దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా మంగళవారం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరంగంటి రవి దర్గాలోని హజరత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాలై సమాధులకు చాదర్లు సమర్పించినారు.. మత గురువు మౌలానా యాసిన్ గారు ప్రత్యేక ప్రార్థనలు చేసినారు.. అనంతరం దర్గా కమిటీ వారిని శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నయీముద్దీన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు..



# క్రిస్టియన్ మిషనరి స్కూల్ ముసుగులో విద్యా దోపిడి

– సింగరేణి యాజమాన్యం లీజును ఉపసంహరించుకోవాలి

– సింగరేణి పాఠశాల ద్వారా విద్యను అందించాలి

– యంఆర్‌పిఎస్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తిమోతి



**గోదావరిఖని , జూన్ 18 (ప్రజాజ్యోతి)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో క్రిస్టియన్ క్రిస్టియన్ మిషనరీ ముసుగులో అధిక ఫీజులతో ఆర్థిక దోపిడికి గురి చేస్తున్న సెక్రెడ్ హార్ట్ హై స్కూల్ యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాసర్ల తిమోతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణి కార్మిక, కార్మికేతరుల పిల్లలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలని కోట్లాది రూపాయలు విలువ చేస్తే స్థలాన్ని అతి తక్కువ ధరకే సింగరేణి యాజమాన్యం క్రిస్టియన్ మిషనరీ స్కూల్ స్థాపనకు స్థలంను లీజు పద్ధతిన అందిస్తే క్రిస్టియన్ మిషనరీ సంస్థ వారు స్కూల్ ఏర్పాటు చేసి, కొన్ని సంవత్సరాల నుండి విద్యను అందిస్తున్నప్పటికి అప్పటి నుంచి నేటి వరకు ఎన్నడూ లేని విధంగా కొన్ని సంవత్సరాల నుండి ఈ క్రిస్టియన్ మిషనరీ స్కూల్ సెక్రెడ్ హర్ట్ హైస్కూల్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకుండా అసలు ప్రభుత్వ నిబంధనలు తమకు వర్తించేవనే విధంగా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎన్నడూ లేని విధంగా ప్రతి విద్యా సంవత్సరం ఉన్న ఫీజులకు అదనంగా 20% నుండి 40% వరకు ఫీజులను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.. ఈ పాఠశాలలో ఎలాంటి పేరెంట్స్ కమిటిని వేకుండా కమిటిని సంప్రదించకుండానే ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాలను నిలువునా ఆర్థిక దోపిడికి పాల్పడుతుందని ఆరోపించారు. ఇదేమిటని స్కూల్ నిర్వహకులను, ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే ఫీజు చెల్లించే స్థోమత ఉంటేని పిల్లలను చదివించండి లేదంటే ఈ పాఠశాలకు పంపించకండి అంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు 25% సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యను ఫీజులో రాయితీ ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికి, ఆ నిబంధునలను సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ పట్టించుకోవడం లేదని విమర్శించారు.దీనికి తోడు పాఠశాల యాజమాన్యం గోదావరిఖనిలో బుక్ షాప్ నిర్వహకులతో కమీషన్ కోసం కుమ్మకై సెక్రెహార్ట్ హైస్కూల్ లో చదివే పిల్లలు అందరూ పాఠశాల యాజమాన్యం సూచించిన బుక్ షాపులలోనే పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్ అన్నింటిని కొనాలని కండీషన్లు పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూట్లు, సాక్షులు, టై బెల్ట్, బ్యాడ్జి మా పాఠశాలలోనే కొనుగోలుచేయాలని తల్లిదండ్రుల ను వేధింపులకు గురి చేస్తున్నారని,ఉన్న ఫీజులకు అదనంగా 20%-40% వరకు ఫీజులను విపరీతంగా పెంచి, బలవంతపు వసూళ్ళకు క్రిస్టియన్ మిషనరీ స్కూల్ ముసుగులో భారీ విద్యా దోపిడికి పాల్పడుతుందని ఆక్షేపించారు. సామాన్య, మధ్యతరగతి నిరుపేద పిల్లలకు మిషనరి స్కూల్స్ ను ఏర్పాటు చేసి నామ మాత్రపు ఫీజులు తీసుకోవాలనే నియమాలను అతిక్రమించి కార్పోరేట్ స్థాయిలో ఫీజుల వసూళ్ళు చేసి అక్రమాలకు ,విద్యా దోపిడికి పాల్పడుతున్న పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .అధికారుల వద్ద మిషనరీ స్కూల్స్ సేవా ద్వారా పిల్లలకు విద్యాదానం చేస్తున్నామంటూ నమ్మబలుకుతుందని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న స్కూల్ లీజును సింగరేణి సంస్థ ఉపసంహరించుకోవాలని, ఇదే భవనంలోనే సింగరేణి సంస్థ ఈ ప్రాంత పిల్లలకు పాఠశాలను ఏర్పాటు చేసి తక్కువ ఫీజుతో విద్యను అందించాలని కోరారు.

# సదుపాయాల కల్పనలో ఆర్టీసీ నిర్లక్ష్యం

– ఎవరికీ పట్టని ప్రయాణికుల ఇబ్బంది

– వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము




**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):** ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు కనీస వసతులు కరువ-య్యాయి. వసతుల కల్పనలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల బస్టాండ్‌లో సరైన సదుపాయాలు లేక ప్రయాణికులు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని మంగళవారం వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము అధికారులను కోరారు. నిత్యం వందల బస్సులు, వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఆర్టీసి బస్టాండ్ విస్తరణ, అభివృద్ధి విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు చొరవ చూపడం లేదని ఆర్టీసీ అధికారులకు ఆదాయంపైన ఉన్న ధ్యాస.. సౌకర్యాల కల్పనపైన లేదని బచ్చు రాము ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం ఆర్టీసీ బస్టాండ్ నిర్మించి 30 ఏళ్లయిన నేటికి పెద్దగా సదు-పాయాలు, విస్తరణకు నోచుకోలేదని ఇక్కడి నుండి దూర ప్రాంతాలకు నిత్యం వందల సంఖ్యలో బస్సులు నడుస్తుంటాయి వేలసంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా నేటికీ సరైన సదుపాయాలు సమకూర్చకపోవడం ప్రయాణికులకు శాపంగా మారిందని బచ్చు రాము అన్నారు.బస్టాండ్‌లో ప్రయాణికులకు తాగునీటి వసతి, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానికులు ఏళ్ల కాలంగా అధికారులను కోరుతున్నా స్పందన లేదని అన్నారు. బస్టాండ్ నిర్మించినప్పుడు కట్టిన మరుగు దొడ్లు, మూత్రశాలలు తప్ప నేటికీ ఇప్పటి పరిస్థితులను జనాభాను బట్టి వాటిని విస్తరించలేదు. ఇప్పటికైనా అధికారులు బస్టాండ్ లో ఉన్న లోటుపాట్లను గుర్తించి వాటిని పరిష్కరించాలని అధికారులను బచ్చు రాము కోరారు.

# దేశానికి అన్నం పెట్టేది రైతన్న... రైతుకు భరోసా ప్రధాని మోదీ

● పీఎం కిసాన్ సన్మాన నిధి పథకం కింద 20 వేల కోట్ల సహాయం

● కేంద్ర జల వనరుల రైల్వే సహాయ మంత్రి సోమన్న






**జమ్మికుంట, జూన్ 18 (ప్రజా జ్యోతి ) :** జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం రోజున భారత ప్రధాని నరేంద్ర మోదీ చే వారణాసి ఉత్తరప్రదేశ్ వేదికగా 17 వ పియం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ఈ సంవత్సరం మొదటి విడతగా జరిగే నిధుల విడుదల కార్యక్రమంను కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట లో ప్రత్యక్షం గా వీక్షించే కార్యక్రమం ను ఏర్పాటు చేశారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర జల శక్తి,రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న హాజరయ్యారు.. మంత్రి సోమన్న కేంద్ర జలశక్తి రైల్వే శాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతులకు పంట పెట్టుబడి సాయం అందించేందుకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ను 2019 ఫిబ్రవరిలో ఉత్తర్ ప్రదేశ్ గోరఖ్ పూర్ లో మోదీ గారు ప్రారంభించారని, ఈ పథకం ద్వారా మూడు విడతల్లో 2,000 చొప్పున సంవత్సరానికి రూ. 6,000 సాయంగా అందిస్తూ నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని తెలిపారు. ఈ పథకం లో భాగం గా 17 వ విడతగా ఈ రోజు 9.26 కోట్ల మంది రైతులకు సుమారు 20,000 కోట్ల రూపాయలు చేయడం జరుగుతుంది అని అదేవిధంగా వ్యవసాయ పద్ధతులలో తోటి రైతులకు సహకరించడానికి పారా-ఎక్స్టెన్షన్ వర్కర్లుగా పనిచేయడానికి 'కృషి సఖి'లుగా శిక్షణ పొందిన 30,000 మందికి పైగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రధాని మోదీ సర్టిఫికేట్లను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.అదే విధం గా వ్యవసాయ సాంకేతిక అనుప్రయోగ పరిశోధన సంస్థ జోన్ మాజీ అధికారి డా. షేఖ్ ఎన్ మీరా మాట్లాడుతూ ప్రపంచం లోనే మన దేశం లో అత్యధికం గా సుమారు 80% చిన్న సన్న కారు రైతులు వున్నారని వారికి ఆర్థికం గా చేయూతని ఇవ్వడానికి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. వ్యవసాయం లో అగ్రి డ్రోన్ల మిద 85% సబ్సిడీ ఇస్తూ అందులో మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి శిక్షణ ను ఇచ్చే ఏర్పాటు చేస్తుందని దీనిని రైతులు తప్పకుండా సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు...హుజురాబాద్ శాసన సభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పి యం కిసాన్ సమ్మాన్ నిధులను రైతులు పెట్టుబడి గా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. అలాగే ఈ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ద్వారా తగిన శాస్త్రీయ సాంకేతిక సలహాలు పొందుతూ వ్యవసాయ రంగం లో రాణించాలని రైతులను కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ప్రధాన కార్యదర్శి పరిపాటి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతును రక్షించేందుకు, వారి కుటుంబానికి భరోసా ఇవ్వడం కోసం రైతులకు భీమా ను కల్పించాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రస్తుతం వ్యవసాయం లో రైతులు నేల ఆరోగ్యం పై అధికం గా దృష్టి పెట్టాలని నేల ఆరోగ్యమే మానవ మనుగడకు అవసరం అని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ %Ꮷ% హెడ్ డా. ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ పథకం కింద తెలంగాణ రాష్ట్రం లో సుమారు 29.50 లక్షల మంది రైతులు 590 కోట్ల రూపాయలతో లబ్ధి పొందగా అందులో కరీంనగర్ జిల్లా పరిధిలో 90515 మంది రైతులు 18.1 కోట్ల రూపాయలు పొందారని తెలిపారు. ఈ పథకం ద్వారా అదనం గా రైతులు ఆర్థికం గా సహాయం పొంది తద్వారా వ్యవసాయానికి అవసరమైన వివిధ ఇన్ పుట్స్ అనగా విత్తనాలు, మందులు మొదలైనవి కొనుగోలు చేసుకోవడం తో పాటు వారి ఆదాయం పెంచడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హుజురాబాద్ ఆర్. డి. ఓ, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, ఆదర్శ రైతులు, వ్యవసాయ అనుబంధ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీలకు నరేంద్ర మోడీ బాధ్యత వహించాలి

– ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):** బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే నీట్ పేపర్ల లీకేజీ జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో నీట్ రద్దు చేయాలని ధర్నా, పేపర్ లీకేజీకి నిరసన చేపట్టారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పేపర్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరీక్ష సందర్భంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, జిల్లా ఇన్చార్జ్ లు జె.రమేష్, గోపాలకృష్ణ మాట్లాడారు. ఎంతో వ్యయ ప్రయాసలకు వచ్చి చదివిన విద్యార్థులు లీకేజీతో నష్టపోయారన్నారు. విద్యార్థుల జీవితాలతో బీజేపీ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆరోపించారు. ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపణలు వచ్చాయన్నారు.ఒకే కేంద్రంలో ఆరుగురికి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు లీకేజీ పైసిట్టింగ్ చేస్తే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దుచేసి వీలైనంత త్వరగా మళ్లీ పరీక్షలు జరిపించాలన్నారు.రద్దు చేసేదాకా పోరాటం కొనసాగిస్తామన్నారు. శ్రీరామ్, మహేష్, చంద్రశేఖర్, మోహన్, రాము, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## టాస్క్ ఫోర్స్ పోలీసుల సంయుక్త దాడులలో 6,67,075/- రూపాయల విలువ గల అంబర్, జర్థ, గుట్కా ప్యాకెట్ల పట్టివేత




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్18:** నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేట పోలీసులు,టాస్క్ ఫోర్స్ పోలీసులు, సంయుక్తంగా పలు కిరాణా షాపులలో దాడులు నిర్వహించి ప్రభుత్వ నిషేధిత అంబర్,జర్ధ,గుట్కా ప్యాకెట్లను, పాన్ మసాలా మరియు పొగాకు జర్ధా కలిపి అమ్ముతున్నందున పట్టుకొవడం జరిగింది. పట్టుబడిన వారి వివరాలు 1) అశోక్ పసారి కిరాణం మరియు గోదాంలో 6,44,865/- రూ. విలువ గల గుట్కా పట్టివేత. 2) కే. వెంకట్ రాములు %o /శీ% కృష్ణయ్య కు చెందిన కృష్ణ కిరణంలో 13,090/- రూ. విలువ గల గుట్కా పట్టివేత. 3) నజీర్ అహ్మద్ %o/శీ% అబ్దుల్ చెందిన కిరాణంలో 9120/- విలువగల గుట్కాలు, విమల్, టొబాకో పట్టివేత. ఈ సందర్భంగా పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ధ,గుట్కా ప్యాకెట్లను అక్రమంగా కిరాణంలో నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున ఎస్ఐ పంచనామా అనంతరం సీఐ శివ శంకర్ ఆదేశాల మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అంబర్ జార్ధ,గుట్కా లను నిషేధించినందున వాటిని ఎవరు కూడా రవాణా చేయడం గాని, నిల్వ ఉంచడం గాని, ప్రజలకు అమ్మడం గాని చేయరాదని లేనియెడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూన్ 18:** నారాయణపేట జిల్లా అభివృద్ధి సమిష్టి కృషితో సాధ్యమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేటకు కొత్తగా బదిలీపై వచ్చిన జిల్లా కలెక్టర్ ను మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీ సీ సీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగ ఖాళీల భర్తీకి ఉద్యోగమేళ

**నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి)18 జూన్:** -జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఎంప్లాయిమెంట్ కార్యాలయం నాగర్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో వరుణ్ మోటార్స్ హైదరాబాద్ మరియు విజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ద్వారా 150 ఉద్యోగ ఖాళీల భర్తీకి జూన్ 20న ఉదయం 10:30 నిమిషాలకు ఉద్యోగ మేళ నిర్వహించబడుతుందని, ఇందుకుగాను అర్హత కలిగి పదవ తరగతి,ఐటీఐ,ఆపైన చదివిన 18 నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగులు దరఖాస్తు చెసుకోవచ్చుని జిల్లా జూనియర్ ఉపాధి కల్పనాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నేషనల్ ఐటిఐ కళాశాలలలో ఉదయం 10-30 గంటలకు మేళ నిర్వహించ బడుతుందని,ఎన్నికైన అభ్యర్థులకు నెలకు 10 వేల నుండి 15 వేల వరకు జీతం ఇవ్వబడుతుందని ఐటిఐ అభ్యర్థులకు హైదరాబాదులో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడుతుందని,శ్రీ విజయ బయో ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఎన్నిక అయిన వారికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నేరుగా ఉద్యోగం కల్పించబడుతుందని,ఇతర వివం-ములకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం సిబ్బందిని (9701200819,9885462005) సంప్రదించాలని వారు కోరారు.

# వర్షాలకు కూలిన ఇంటి గోడ




**బషీరాబాద్ జూన్ 18 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఆదివారం రోజు ఇంటి గోడ కూలిపోయిందని, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం జీవన్గి గ్రామానికి చెందిన కోర్వని అంజిలప్ప ఇల్లు రెండు మూడు రోజులు కురిసిన వర్షం తాకిడికి కూలిపోయింది, ఆయన కొద్ది రోజులుగా హైదరాబాదులో ఉ ంటున్నారు, అదృష్టవషత్తు ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అన్నారు, ప్రభుత్వము ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రోత్సాహక కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో బుధవారం ఉదయం 11గంటలకు వీఐపీ సంస్థ వారు ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్రోత్సాహక కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. పదవ తరగతిలో పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నున్నారు.

## ఈనెల 20న నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



**నాగర్ కర్నూల్(ప్రజా జ్యోతి)18 జూన్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 20న జాతీయ నులిపురుగుల నివారణ కొరకు 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రను పంపిణీ చేస్తున్నట్లు బిజినపల్లి మండల వైద్యాధికారి ఎం. శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజినపల్లి, లట్టుపల్లి వైద్య ఆరోగ్య సిబ్బందికి,ఆశా కార్యకర్తలకు సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాభ్యాస సమయంలో శుభ్రత పాటించకుండా కలిషిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలో నులిపురుగులు, కొంకి పురుగులు,ఎలికా పాములు తయారైతాయని వాటిని నివారణకు అల్ బెండజోల్ మాత్ర విశేషంగా పని చేస్తుందని అన్నారు. శరీరంలో నులిపురుగులు ఉండడం వల్ల విద్యార్థి ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక శారీరక పెరుగుదల, చురుకుదనం మందగిస్తాయని పాఠశాలకు వెళ్లే హాజరు శాతం తగ్గుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈనెల 20 గురువారం నాడు మండల పరిధిలోని అన్ని అంగన్వాడీల కేంద్రాల, ప్రాథమిక పాఠశాలలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో, జూనియర్ కళాశాలలలో, డిగ్రీ కళాశాలలతోపాటు, గుర్తించిన బడి బయట ఉన్నవారికి ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా వేస్తామని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 20న హాజరు కాకుంటే తిరిగి 27న మాత్రల పంపిణీ చేస్తామని అన్నారు. బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 7656 మందిని గుర్తించామని 32 పాఠశాలలు, 24 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ మాత్రలు వైద్య ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తల ద్వారా అందజేస్తామని, ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాతనే మాత్రలను స్వీకరించాలని అన్నారు. బిజినపల్లి మండల కేంద్రం, వెలుగొండ, శాయంపల్ల పాల్గొన్నారు.

## ఈనెల 21 నుండి స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపికలు

– జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంతరావు



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో (హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్) 4 గవ తరగతి ప్రవేశాల కొరకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాల బాలికలకు ఎంపికలు జూన్ 21వ తేదీ నుండి నిర్వహించబడునని జిల్లా య-ువజన, క్రీడల శాఖ అధికారి కే.హనుమంతరావు తెలిపారు. మండల స్థాయిలో ఎంఈఓ ఆధ్వర్యంలో 21-06-2024 నుండి 25-06-2024 తేదీలలో వ్యాయామ అధ్యాపకులు ద్వారా ఎంపికలు జరుగుతాయన్నారు. మండల స్థాయిలో ఎంపిక అయిన వారికి జిల్లా స్థాయిలో 03-07-2024 నాడు బాల బాలికలకు వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ లో ఎంపికలు జరుగుతాయన్నారు. బాల బాలికలు ఉదయం 8 గంటలలోపు రిపోర్ట్ చేయవలసిందిగా సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి 11-07-2024 , 12-07-2024 నాడు స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట నందు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి బోనాఫైడ్ సర్టిఫికెట్ ,జనన ధ్రువపత్రం(మున్సిపల్ లేదా పంచాయతీ ).కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డ్ సమర్పించవలెనని తెలిపారు. 01-09-2015 తేదీ 31-08-2016 తేదీల మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. మూడవ తరగతి, ప్రోగ్రెస్ రిపోర్ట్ తోపాటు పాస్పోర్ట్ సైజ్ ఫొటోగ్రాఫులతో హాజరు కావాల్సిందిగా కోరినారు.

## జూన్ 23న వికారాబాద్‌లో మెగా జాబ్ మేళా

– 60 కి పైగా కంపెనీలలో 8వేల ఉద్యోగాల ఖాళీలకు ఎంపికలు

– యువజన, క్రీడల శాఖ అధికారి హనుమంతరావు



**వికారాబాద్ ప్రతినిధి, జూన్18(ప్రజా జ్యోతి):** ఈనెల 23న టీజీ స్టెప్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వికారాబాద్ గౌలికర్ నర్సింగ్ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుండి మేఘా జాబ్ మేళా నిర్వహించబడును అని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కే.హనుమంతరావు తెలిపారు. సుమారు 60కు పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొనుచున్నారని 5వేల నుంచి 8వేల పైగా వివిధ క్యాటగిరిలలో ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని తెలిపినారు. ఏదైనా కోర్సులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కలవారు, ఇతర విద్యా అర్హతలు ఉన్నవారు, లేనివారు కూడా ఇందులో పాల్గొనవచ్చునని అన్నారు. ఐటిఐ, డిప్లొమా, హోటల్ మేనేజ్మెంట్, బీఫార్మ ,ఎం ఫార్మా, తోపాటు ఇంజనీరింగ్, ఎంబీఏ అర్హులైన 18 నుంచి 35 సంవత్సరాల యువతి, యువకులు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని అన్నారు. ఉదయం 9 గంటల లోగా అభ్యర్థులు బయోడేటా, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, తీసుకొని హాజరు కావాలని సూచించారు.

# ఇంటి నెంబర్లు ఇవ్వడంలో జాప్యం తగదు

– సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

– హెచ్చరించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సిహెచ్ మంజుల





వికారాబాద్ ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి): వికారాబాద్ మున్సిపల్ పరిధిలో కొత్తగా నిర్మించే ఇండ్లకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటి నంబర్లు ఇవ్వాల్సిందేనని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలా కాకుండా సిబ్బంది ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ రెవెన్యూ విభాగంతో చైర్ పర్సన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. వికారాబాద్ పట్టణంలో కొత్తగా నిర్మించిన ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించడంలో రెవెన్యూ సిబ్బంది అవకతవకలకు పాల్పడుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటివి ఇకపై పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపల్ కు మరింత ఆదాయం వచ్చేలా రెవెన్యూ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఆర్వో కృపాకర్, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### మెగా జాబ్ మేళా క్యాలెండర్‌ను

## ఆవిష్కరించిన శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ ప్రతినిధి, జూన్18 (ప్రజా జ్యోతి): ఈనెల 23న వికారాబాద్లో నిర్వహించే మెగా జాబ్ మేళా క్యాలెండర్ ను మంగళవారం తెలంగాణ శాసన సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని స్పీకర్ నివాసంలో జాబ్ మేళా క్యాలెండర్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కే.హనుమంతరావు, యువజన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు కోలుకుంద సంతోష్ కుమార్, నాయకులు వెంకటేష్, రాఘవన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి వరకు మెట్రోను పొడిగించండి

– మియాపూర్ నుండి పటాన్చెరు వరకు మెట్రో పనులను ప్రారంభించండి

– మెట్రో ఎండికి విన్నవించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



ప్రజాజ్యోతి/పటాన్ చెరు పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలకు అనుగుణంగా గత ప్రభుత్వంలో ప్రతిపాదించిన విధంగా మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు మెట్రో పనులు ప్రారంభించాలని, పటాన్ చెరు నుండి సంగారెడ్డి వరకు మెట్రోను పొడిగించాలని కోరుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు మంగళవారం హైదరాబాద్ లోని మెట్రో రైల్ కార్యాలయంలో మెట్రో రైల్ ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోని అతిపెద్ద పరిశ్రమ ప్రాంతంగా పేరు పొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించడంలో మెట్రో రైలు ఏర్పాటు కీలక భూమిక పోషించనుందని తెలిపారు. గతంలో ప్రతిపాదించిన విధంగా మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు డిపిఆర్ పనులను పూర్తిచేసి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కోరారు. దీంతో పాటు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి వరకు వచ్చే దశలో మెట్రో రైలు పొడిగింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి అధికారులు సానుకూలంగా స్పందించారని.. మెట్రో ఫేస్ 2 లో భాగంగా ప్రతిపాదించిన మేరకు పటాన్ చెరు వరకు మెట్రో రైలు పొడిగింపు పనులు త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారని ఆయన పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

– చేవెళ్ల తాజామాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి



చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి): వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చేవెళ్ల తాజా మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి సూచించారు. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందువల్ల అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఇళ్ల ముందు వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు వాయించాలన్నారు. వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల దోమలు స్వైరవిహారం చేస్తాయని, దోమలు ద్వారా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, బోదకాలు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జ్వరం లాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని తెలిపారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో పిల్లలు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు తల్లిదండ్రులు దగ్గర ఉండి బస్సు ఎక్కించాలన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, అధికారులు హాస్టల్లో తనిఖీలు చేయాలన్నారు.

# నేడు ఫాల్కన్ టెక్నో ప్రాజెక్ట్స్ ఐపీఓ ప్రారంభం

FALCON

హైదరాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి) : ఫాల్కన్ టెక్నో ప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.13.69 కోట్లు సమీకరించాలని యోచిస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జూన్ 19న ఐపీఓ ప్రారంభం కానుందని తెలిపారు. ఫాల్కన్ టెక్నో ప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్ పెట్రోలియం రిఫైనరీలు, హౌసింగ్ ఎస్టేట్స్, న్యూక్లియర్ పవర్, కన్స్ట్రక్షన్ వంటి రంగాల్లో క్లయింట్లకు మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సేవలను అందించడంలో ప్రత్యేకత కలిగి ఉందన్నారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్ఫామ్లో పబ్లిక్ ఇష్యూను ప్రారంభించడానికి కంపెనీ ఆమోదం పొందిందన్నారు. పబ్లిక్ ఇష్యూ జూన్ 19 న ప్రారంభమై జూన్ 21 న ముగుస్తుందని తెలిపారు.

# ఈనెల 27న గ్లోబల్ ఫార్మాస్యూటికల్ క్వాలిటీ సమ్మిట్

IPA
INNOVATION. QUALITY. GLOBAL REACH.

హైదరాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి) : గ్లోబల్ ఫార్మాస్యూటికల్ క్వాలిటీ సమ్మిట్ యొక్క 9వ ఎడిషన్ను జూన్ 27-28 న ముంబైలో నిర్వహించనున్నట్లు ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్(ఐపిఎ) లుపిన్ మేనేజింగ్ డైరెక్టర్ క్వాలిటీ ఫోరమ్ చైర్మన్ నీలేష్ గుప్తా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం సమ్మిట్ యొక్క ఉద్దేశం, తయారీ, నాణ్యతలో పురోగతి రోగి కేంద్రీకృత, రాబోయే దశాబ్దంలో ఫార్మాస్యూటికల్ రంగం కార్యకలాపాలు, తయారీని కొరకు సాంకేతికతను ఎలా ఉపయోగించవచ్చో విశ్లేషించే సెషన్లను సమ్మిట్ ప్రదర్శిస్తుందన్నారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్ సెక్రటరీ జనరల్ మిస్టర్ సుదర్శన్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం, వ్యాపార, అంతర్జాతీయ నిపుణుల నుండి వాటాదారులు హాజరవుతారన్నట్లు చెప్పారు.

# అదనపు బస్సులు నడిపించాలి

– సమయానికి బస్సులు లేక విద్యార్థుల అవస్థలు

– బిజెపి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి



చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి): విద్యార్థులు ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బస్సులు నడిపించాలని భాజపా చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అతెల్లి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తున్నామని చెప్పి.. బస్సుల సంఖ్యను పూర్తిగా తగ్గించిందన్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు సైతం సమయానికి తరగతులకు చేరుకోలేక పోతున్నారన్నారు. గతంతో పోలిస్తే బస్సు సర్వీసుల సంఖ్య తగ్గిందని తెలిపారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని గ్రామాల నుంచి ఉదయం సాయంత్రం సమయానుగుణంగా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం టౌన్ అధ్యక్షులు బండారి చంద్రశేఖర్ రెడ్డి, మల్గారి మచ్చేందర్ రెడ్డి, జై సింహ రెడ్డి, వద్దే గణేష్ పాల్గొన్నారు.

# హెరిటేజ్ పాడి రైతులకు 2 లక్షల ప్రమాద బీమా

– హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన

– హెరిటేజ్ డైరీ జోనల్ ఇంచార్జ్ సత్యనారాయణ

– రీజినల్ హెడ్ నర్సింగ్ రావు



**మహేశ్వరం, జూన్ 18, (ప్రజా జ్యోతి )** రైతులు వ్యవసాయానికి అనుబంధ పాడి పరిశ్రమ చేపట్టి లాభాలు గడించాలని హెరిటేజ్ డైరీ జోనల్ ఇంచార్జ్ సత్యనారాయణ,రీజినల్ హెడ్ నర్సింగ్ రావు, ఏరియా మేనేజర్ వెంకటేశం, కొత్తూరు బీఎంసీ ఇన్చార్జి శ్రీనివాస్ నాయుడు, సూపర్ వైజర్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. డైరీ కి పాలు పోసే ప్రతి రైతుకి రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో మంగళవారం హెరిటేజ్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యనారాయణ నర్సింగ్ రావు, వెంకటేశం పాల్గొన్నారు. హెరిటేజ్ ద్వారా కల్పిస్తున్న సదు-పాయాలను పాటి రైతులకు వివరించారు. సబ్సిడీపై దాన,పాడి ఆవులకు ఇన్సూరెన్స్,రుణ సదుపాయం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. పశుపోషణ గురించి అవగాహన కల్పించారు. హెరిటేజ్ పాడి రైతులకు పది రోజులకు ఒక సారి రైతులకు అమౌంటు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ప్రమాద బీమా పాత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారిగా పూర్తి చేయిస్తా

– డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం

– కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను దశరవాదిగా పూర్తి చేయించి, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని న్యూ గౌతమ్ నగర్ లో స్థానిక నివాసితులు గత కొద్దిరోజులుగా డ్రైనేజీ సమస్య ఉందని మంగళవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు కార్పొరేటర్ సతీష్ గౌడ్ జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి గౌతమ్ నగర్ లో పర్యటించారు. పర్యటనలో భాగంగా బస్తీలో డ్రైనేజీ నీరు వెళ్లేందుకు పైపులైన్ సరిగా లేకపోవడం వల్ల డ్రైనేజీ లైన్ చౌక్ అయితుందని గమనించి జలమండలి మేనేజర్ అనిల్ కు వెంటనే టర్నింగ్ లో యు పైప్ లైన్ వేసి సమస్యని పరిష్కరించాలని జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ ను ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరిస్తారని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా బస్తీలలో ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే సమస్య పరిష్కరిస్తానని సతీష్ గౌడ్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అంజయ్య, సురేష్ గౌడ్, గోపాల్, సురేందర్ నాయుడు, వీరేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి 166వ వర్ధంతి వేడుకలు

– ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తితో రాజకీయాల్లో రాణించాలి

– కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్




**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఝాన్సీ లక్ష్మీబాయి 166వ వర్ధంతి పురస్కరించుకుని కూకట్ పల్లి హౌసింగ్ ఫిఫ్త్ ఫేజ్ లో జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఝాన్సీ లక్ష్మీబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఝాన్సీలక్ష్మీ బాయి స్ఫూర్తితో మహిళలు రాజకీయాల్లోకి రాణించాని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని అన్నారు. చదువుకున్న వారు పాలనా పరమైన విధానపరమైన అంశాలపై అవగాహన కలిగిన మహిళలు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ సిఎం జనసేనాని సాధారణ కుటుంబాల నుండి వచ్చారని, ఆయన స్ఫూర్తితో మహిళలు వస్తారని పేర్కొన్నారు. రాజకీయాల్లో మహిళా నాయకులు బాధ్యత కలిగి ఉండాలని తాము కోరుకుంటు న్నట్లు చెప్పారు. తల్లి లాంటి మహిళలే జనసేన పార్టీకి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మహిళల కోసం ఎన్ని చట్టాలు తెచ్చిన రక్షణ లేకుండా పోతుంది

– చట్టాలపై భయం ఉంటేనే వేధింపులకు కళ్లెం వేయగలం

– బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి

– ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని ప్రజాసంఘాల డిమాండ్




**కూకట్పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :**మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా వారికి మాత్రం రక్షణ లేకుండాపోతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, ఐద్వా మండల కార్యదర్శి వి. కరుణ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో 6 సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ రాలే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లు డ్రైవర్ బలరాం తల్లితో పాటు నిద్రిస్తున్న ఆరేళ్ల పాలికను ఎత్తుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడి హతమార్చాడు. ఆ మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, చట్టాలపై భయం ఉంటేనే వేధింపులకు కళ్లెం వేయగలమని అశ్లీలసైట్లు, వీడియోలతో యువత చెడు అలవాట్లకు పాల్పడుతున్నారని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తిక్, ఐద్వా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సుగుణ, సీఐటీయూ నాయకులు పి.శంకర్, సతీష్, అనిత, మౌనిక, కవిత, దీప్తి, రాజు, మల్లేష్, మాధవి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ గౌడ హాస్టల్ భవనానికి వీర్ కుమార్ గౌడ్ రూ.1లక్ష విరాళం



**శేరిలింగంపల్లి, జూన్18 (ప్రజాజ్యోతి):** గౌడ హాస్టల్ ఆధ్వర్యంలో నందిగామ గ్రామంలో నిర్మిస్తున్న నూతన హాస్టల్ భావన నిర్మాణం కోసం శేరిలింగంపల్లికి చెందిన గౌడ ప్రముఖులు పి.వీర్ కుమార్ గౌడ్ రూ.1 లక్ష విరాళాన్ని అందించారు. అందుకు సంబంధించిన చెక్కును శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, గౌడ హాస్టల్ ఉపాధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, సంయుక్త కార్యదర్శి అశోక్ గౌడ్ లతో కలిసి హాస్టల్ అధ్యక్షుడు చక్రవర్తి గౌడ్ కి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ హాస్టల్ అభ్యున్నతి కోసం కృషి చేసే వారికి యావత్ గౌడ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. యు-ంవత భవిష్యత్తుకు హాస్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని,అందుకు దాతల సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో గౌడ హాస్టల్ ప్రముఖులు ప్రతాప్ లింగం గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, శైలజా గౌడ్, ఆయిలి వెంకన్న గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్పై వాస్తవాలను పంచుకోండి, ప్రాణాలను రక్షించండి'

– కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ వెంకటయ్య



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా(నాగారం) ప్రజా జ్యోతి జూన్ 18:** మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం 26 జూన్ 2024 సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన జీవనశైలిని నడిపించడం యొక్క ప్రాముఖ్యత గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి మంగళవారం నాగారం మున్సిపాలిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ వెంకటయ్య సమక్షంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని కీసర పోలీసులు నిర్వహించారు. ఇందులో డ్రగ్స్ వల్ల ఆరోగ్యం, సమాజంపై జరిగే పరిణామాలను గురించి విద్యార్థులకి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు ఎన్ డి పి ఎస్ చట్టం గురించిన చట్టపరమైన నిబంధనలు మరియు శిక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, సబ్-ఇన్స్పెక్టర్ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, కీసర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో డ్రగ్స్ కలకలం

– పాడుపడిన కోళ్ల ఫారంలో తయారీకి పూనుకున్న ముఠా
– నమ్మదగిన సమాచారంతో దాడులు చేసి నిందితులను పట్టుకున్న నార్కోటిక్, స్థానిక పోలీసులు
– డ్రగ్స్ విలువ సుమారు కోటి రూపాయలు ఉంటదని తెలిపిన జిల్లా ఎస్పీ రూపేష్




**ప్రజాజ్యోతి/పటాన్ చెరు** గుట్టు చప్పుడు కాకుండా నిషేధిత డ్రగ్స్ ఆల్ఫోజోలం తయారు చేస్తున్న ముఠాను తెలంగాణ నార్కోటిక్స్ మరియు స్థానిక పోలీసులు గుట్టు రట్టు చేసిన సంఘటన గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది జిల్లా ఎస్పీ రూపేష్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల గ్రామానికి చెందిన గోస్కొండ అంజిరెడ్డి మరియు కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ గౌడ్, అనంతరం గ్రామానికి చెందిన సాయి గౌడ్, వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలానికి చెందిన క్యాసారం రాకేష్,ఈ నలుగురు ముఠాగా ఏర్పడి, కొత్తపల్లి గ్రామ నికి దూరంగా ఉన్న ప్రభాకర్ గౌడ్ కు చెందిన అసైన్డ్ భూమిలో ఉన్నటువంటి కోళ్ల ఫారం షెడ్డులో గుట్టు చప్పుడు కాకుండా డ్రగ్స్ తయారీ కేంద్రాన్ని గత ఆరు నెలల గా నిర్వహిస్తున్నట్టు తెలిపారు, ఆ ప్రాంతం దట్టమైన అడవిలో ఉండడంతో ఎవరికి అనుమానం రాకపోవడంతో కార్యకలాపాలు జరిగాయని తెలిపారు, నమ్మదగిన సమాచారంతో నార్కోటిక్స్ విభాగం మరియు స్థానిక పోలీసులు జరిపిన స్టింగ్ ఆపరేషన్ లో ఈ వ్యవహారం బయటకు వచ్చిందని ఆయన తెలిపారు ముఖ్యంగా ఇక్కడ తయారు చేసినటువంటి ఆల్ఫాజోమ్ ను హైదరాబాద్,సంగారెడ్డి, మెదక్ తదితర ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు వారు తెలిపారు, ప్రస్తుతం అంజిరెడ్డి, రాకేష్ ల ను అదుపులో కి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు ప్రభాకర్ గౌడ్ పరారీలో ఉ న్నట్లు, సాయి గౌడ్ పాత నేరం కింద చంచల్ గూడ జైల్ లో ఉన్నట్లు ఆయన తెలిపారు, సాయి గౌడ్ గతంలో కెమిస్ట్రీ గా ఓ ప్రైవేట్ పరిశ్రమలో పనిచేసిన అనుభవంతో ఈ డ్రగ్ తయారీ పూనుకున్నారని వారు తెలిపారు, ఇక్కడ తయారు చేసినటువంటి ఆల్ఫాజోలం డ్రగ్ దాదాపు 40 నుండి 50 లక్షల విలువ వరకు ఉ ంటుందని దీనికి ఉపయోగించే ముడిసరుకుల 60 లక్షల విలువ వరకు ఉంటుందని వారు తెలిపారు, ఈ ఆల్ఫోజోలం డ్రగ్ కల్తీ కల్లు తయారీకి ఉపయోగిస్తారని ఆ కల్లు త్రాగిన వారు అనేక అనారోగ్యాల కు గురవుతారని ఎస్పీ తెలిపారు, త్వరలోనే పరారీలో ఉ న్న ప్రభాకర్ ని పట్టుకొని రిమాండ్ తరలిస్తామని అన్నారు, ఈ సమావేశంలో పటాన్ చెరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, నార్కోటిక్ డిఎస్పి శ్రీధర్, సీఐ సంతోష్, జిన్నారం సీఐ సుధీర్ కుమార్, ఎస్సైలు మహేశ్వర్ రెడ్డి, విజయరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

**అనుమానంగా ఉంటే సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం**
**జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

ఎవరైనా అనుమానితంగా తమ తమ ప్రాంతాలలో ఈలాంటి చర్యలకు పాల్పడిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ విలేకరుల సమావేశంలో ప్రజలను కోరారు సమాచారం ఇచ్చినటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు అలా సమాచారం ఇవ్వడం వలన త్వరితగతిన ఇలాంటి వారిని పట్టుకుని వెంటనే చర్యలు తీసుకోవడానికి సులువుగా ఉంటుందని ఆయన అన్నారు.

## షాబాద్ మండలంలోని హైతాబాద్ ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణి



**షాబాద్ ప్రజా జ్యోతి న్యూస్ (18.06.2024)** షాబాద్ మండలం లోని గ్రామంలోని హైతబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులైనటువంటి వడ్ల చంద్రశేఖర్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైతాబాద్ మాజీ సర్పంచ్ ఖాజామియా పటేల్, గ్రామ కమిటీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గడ్డ వెంకట్ రెడ్డి, కుమ్మరి బాలయ్య, కావలి రవి, ప్రశాంత్, నరసింహ, కృష్ణ, యాదయ్య, శ్రీనివాస్, రాము గౌడ్ ,నరసింహారెడ్డి, దయానంద్ గౌడ్ మరియు ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## న్యూ మారుతీ నగర్ కాలనీ అధ్యక్షుడిగా 'దర్శిరెడ్డి' ఎన్నిక



**మౌలాలి, జూన్ 18, (ప్రజాజ్యోతి):** మౌలాలి డివిజన్ పరిధిలోని న్యూ మారుతీ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడు దర్శిరెడ్డి ఎన్నికైనారు. నూతనంగా ఏర్పడిన పాలకమండలి సభ్యులు మంగళవారం మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, న్యూ మారుతి నగర్ కాలనీ కొత్త అధ్యక్షుడు దర్శి రెడ్డి తో పాటు పాలకమండలి సభ్యులను శాలువాలతో సన్మానించి,శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... ఐక్యత తోనే కాలనీల అభివృద్ధి సాధ్యమన్నారు. కాలనీలో ఏమైనా సమస్యలుంటే తనకు చెప్పాలని కోరారు. న్యూ మారుతీ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్ల వేళలా తన వంతు సహకారం అందిస్తానన్నారు.

## పటేల్ రమేష్ రెడ్డికి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపిన గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా అమెరికాలో జరిగిన ఆట సభలో పాల్గొని, నేడు స్వదేశానికి విచ్చేస్తున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి చేనేత శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిస్థాన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, పి.హరిదీప్ రెడ్డి, వై.శివారెడ్డి, కె.రఘు రామ్, కె.సంతోష్ తరితరులు పల్గొన్నారు.

## తారకరామ నగర్‌లో కార్పొరేటర్ పర్యటన





**మౌలాలి, జూన్ 18, (ప్రజాజ్యోతి):** వినాయక్ నగర్ డివిజన్ పరిధి లోని తారకరామనగర్ బస్తీలో మంగళవారం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, జలమండలి మేనేజర్ నవీన్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యను ఆమె పరిశీలించారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ హామీనిచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని జలమండలి మేనేజర్ నవీన్ ను ఆదేశించారు. తాము కార్పొరేటర్ నివాసానికి వెళ్ళి, సమస్య చెప్పిన వెంటనే,అధికారులతో కలిసి తమ బస్తీకి వచ్చి, వీలైనంత త్వరలో డ్రైనేజీ సమస్య తీరుస్తామని భరోసా ఇచ్చినందుకు స్థానిక ప్రజలు, కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు గంగాదర్, నరసమ్మ, నాగార్జున, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి నవీన్, సాయి సురేష్ శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు అవగాహన సదస్సు

– 12 నెలల నుండి 19 ఏళ్ల వయసు గల ప్రతిఒక్కరూ నులిపురుగుల మాత్రలు వేసుకోవాలి
– డిప్యూటీ డి ఎం హెచ్ ఓ దామోదర్



**చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా నులిపురుగుల నివారణకు చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో అవగాహన సదస్సును చేవెళ్ల డివిజన్లోని ఆరోగ్య సిబ్బందికి అంగన్వాడీ సిబ్బంది,ప్రభుత్వ ప్రైవేటు ప్రాథమిక మాధ్యమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ లకు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ దామోదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 12 నెలల పిల్లల నుండి 19 ఏళ్ల వయసున్న పిల్లల వరకు ఆల్బెండజోల్ మాత్రలు విధిగా వెయ్యాలన్నారు.నులిపురుగుల రహిత సమాజం మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని మనం నిర్మించాలని దీనికోసం అందరూ 20వ తేదీ రోజు సమాయత్తమై అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని ఆ రోజున ఎవరైనా గైరాజరైనచో మరల 27వ తేదీన ఇదే కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రతి పాఠశాలలో ఒక టీచర్ దీనికోసం నోడల్ అధికారిగా కేటాయించాలని ఎలాంటి దుష్పరిణామాలు జరగవని అపోహ పడవద్దని తల్లిదండ్రులు అందర్నీ ఒప్పించి పిల్లలకు మాత్రలు వేయించి ఏర్పాటు ప్రధానోపాధ్యాయులు చేయించాలని అలాగే ఎక్కడైనా చెదురు మదురు సంఘటనలు జరిగితే వెంటనే అక్కడ ఆరోగ్య కార్యకర్తకు తెలియజేస్తే వారు స్పందించి వైద్యాధికారులకు తెలియజేస్తారని తగిన చర్యలు తీసుకుంటామని ఇంకా ఏమైనా జరిగినట్లయితే సిఎస్సి చేవెళ్లలో డాక్టర్ సోమశేఖర గౌడ్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి అందుబాటులో ఉండి సత్వర వైద్య సేవాలు అందిస్తారన్నారు.ఈ కార్యక్రమంలోపట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రాజేశ్వరరావు, ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీ రామకృష్ణారెడ్డి, చేవెళ్ల డివిజన్ వివిధ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మీ కోసం ఒక ఒక గంటసేపు యోగా



**జవహర్ నగర్ (ప్రజాజ్యోతి జూన్ 18):** జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించే యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ లోని బీజేపి కార్యాలయంలో 19వ తేది బుధవారం నుండి 23వ తేది ఆదివారం వరకు ఉదయం 6 గంటల నుండి 7:30 నిమిషాల వరకు ఉచిత యోగ శిబిరాన్ని యోగ అధ్యాపకులైన శంకరాచార్యచే నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న ఈ కాలంలో గాలి, నీరు, ఆహారం కలుషితమై ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు క్రమ క్రమంగా క్షీణిస్తూ వస్తుందని తెలిపారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ఉబకాయం, మధుమేహం, రక్త పోటు, గ్యాస్, నరాల బలహీనత, కీళ్ల నొప్పులు, కంటి చూపు మందగించడం, శ్వాస, గుండెకు సంబంధించిన వివిధ సమస్యలతో పాటు పని ఒత్తిడితో వచ్చే అలసట, తలనొప్పి, నిద్రలేమితనంతో ప్రజలు నానా యాతనలను అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రతి చిన్న విషయానికి హాస్పిటల్ కి వెళ్లడం మందులు వేసుకోవడం అలవాటుగా మారిందని, ఈ మందుల వల్ల సైడ్ ఎఫెక్ట్ వచ్చి కొత్త కొత్త సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కూడా నిత్యము యోగ సాధన చేయడం ద్వారా అనేక దీర్ఘ కాల రోగాల బారి నుండి బయటపడడమే గాక శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ శారీరక దృఢత్వం, ఏకాగ్రత, ముఖవర్చస్సు కలిగి ఎంతో ఆనందంగా జీవితాన్ని గడుపుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని "మీ కోసం ఒక ఒక గంటసేపు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ యోగ జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు.

# పాపిరెడ్డి నగర్ కాలనీలో ఉన్న సమస్యను తక్షణమే పరిష్కరిస్తా

– పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో నెలకొనే ప్రతి సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కరిస్తానని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. బస్తీలోని సి బ్లాక్ రోడ్ నెంబర్ 3, 20 లలో పాడైన నీటి పవర్ బోర్లను గుర్తించి జలమండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం అధికారుల ఆదేశాలతో జలమండలి సిబ్బంది చంద్రారెడ్డి తో కలిసి పాపిరెడ్డి నగర్ బస్తీలో పర్యటించి పాడైన బోర్ల వివరాలను తెలుసుకున్నారు. బోర్లకు త్వరలోనే మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడి కలగాకుండా చూస్తానని చంద్రారెడ్డి హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ భగవంత రెడ్డి, నాయకులు ఎం ఈశ్వర్ రెడ్డి,సాంబశివుడు, రవీందర్ రెడ్డి, బిక్షపతి, సంధ్యారాణి, శ్రీనివాస్ , శివకుమార్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పనులు వెంబడే నిలిపివేయాలి వినతి పత్రం అందించిన గ్రామస్తులు



**శంకర్ పల్లి జూన్18 (ప్రజా జ్యోతి)** మహాలింగాపురం గ్రామానికి చెందిన చెత్త డంపింగ్ యార్డ్ ను బయన్న గూడ గ్రామ పరిధిలో నిర్మించడం పట్ల పనులు నిలిపివేయాలని గ్రామస్తులు మంగళవారం నాడు శంకరపల్లిమండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలింగాపురం గ్రామానికి చెందిన చెత్త డంపింగ్ యార్డ్ ను బయనగూడ గ్రామ పరిధిలో చెత్త వేయడం పట్ల మూడు సంవత్సరాల క్రితం నిలిపి వేశామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాగా అదే స్థలంలోమళ్ళీ తిరిగి డంపింగ్ యార్డ్ నిర్మాణానికి పూనుకోవడం పట్ల అధికారుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ పక్కనే బయన్న గూడ గ్రామస్తుల ఆరాధ్య దైవమైన బయన్న దేవాలయం ఉన్నందున డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# కరోనా అనంతరం తగ్గించిన బస్సుల సంఖ్య పెంచాలి

– పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్ గుప్తా
– యాచారం కందుకూరు రూట్లలో చాలీచాలని బస్సులు
– మూడు వేళల్లో ఒకే ఒక బస్సు.. ప్రయాణికుల ఇక్కట్లు
– అరకొర బస్సులతో తప్పని ప్రైవేటు వాహనాల ఆశ్రయం
– గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని బస్సులు పునరుద్ధరించాలి



**యాచారం, జూన్ 18 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా నడపాల్సిన ఆర్టిసి బస్సులను అధికారులు మరి తగ్గించి నడుపుతున్నారని పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం డిపో అధికారులు నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో రవీందర్ ఫోన్ చేసి అధికారులతో మాట్లాడారు. కరోనా కన్నా ముందు గ్రామీణ ప్రాంతాల్లో వేళకు ప్రయాణికులకు బస్సులు అందుబాటులో ఉండేవని కరోనా అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెద్ద మొత్తంలో తగ్గించడంతో ప్రయాణికుల అవస్థలు రోజురోజుకి పెరిగిపోతున్నాయన్నారు. డయల్ యువర్ కార్యక్రమంలో సమస్యలు పరిష్కారం అయితేనే కార్యక్రమానికి అర్థం ఉంటుందని నాలుగు ఏళ్లుగా డయల్ యువర్ డీఎం కార్యక్రమంతోపాటు అనేక పర్యాయాలు స్వయంగా వినతుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని విన్నవించినా గ్రామాల్లో బస్సుల కొరత మరింత ఎక్కువ అవుతుందన్నారు. కరోనా అనంతరం గ్రామీణ ప్రాంతాలకు నడపాల్సిన బస్సులు ఇప్పటివరకు పునరుద్ధరించలేదన్నారు. కరోనా కన్నా ముందు కొనసాగిన మేడిపల్లి, అజిలాపురం, కొత్తపల్లి, మాల్, మొండిగౌరెల్లి నైట్ హాల్ట్ బస్సులను ఈరోజు వరకు కూడా పునరుద్ధరించలేదని అన్నారు. శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రధాన రహదారులను కలిపే యాచారం కందుకూరు రూట్ లో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఒకే ఒక్క బస్సు నడుస్తుందని ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ మార్గం ద్వారా చాలీచాలని అరకొర బస్సులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రమంలో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడం తప్పడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా రవాణా సౌకర్యం కల్పించకపోతే ఆర్టీసీ ఎవరి సంక్షేమం కోసం పనిచేస్తుందో అన్నారు. అన్ని గ్రామీణ ప్రాంతాలకు బస్సులను సత్వరమే పునరుద్ధరించాలని కోరారు. ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ.. బస్సుల కొరత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని అదనపు బస్సులు నడిపేలా కృషి చేస్తున్నామని అన్నారు.

# ఓయూలో ఘనంగా వంగపల్లి జన్మదిన వేడుకలు



**చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి ):** మలిదశ తెలంగాణ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు దళిత దండోరా ఉద్యమ రథసారథి,ఉస్మానియా యూనివర్సిటీ లో అనేక విద్యార్థి ,సామాజిక ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించి అంబేద్కర్ పూలే, కాన్షిరాం రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని మహనీయుల ఆశయ సాధనకోసం కృషి చేస్తూ తన జీవితాన్ని మాదిగల అభ్యున్నతి కోసం అంకితం చేసిన మహా నాయకుడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకల్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎమ్మెస్ ఎఫ్ ఓయూ అధ్యక్షులు,రీసెర్చ్ స్కాలర్ యల్ నాగరాజు అధ్యక్షతన ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సని రమేష్ పాల్గొని కేక్ కట్ చేసి వంగపల్లి శ్రీనివాస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా మాదిగల అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్న నాయకులు వంగపల్లి శ్రీనివాస్ అని అన్నారు. వంగపల్లి శ్రీనివాస్ జాతి అభ్యున్నతి కోసం ఇలాగే అనేక పోరాటాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు తాళ్ళ అజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమిడేల్లి తిరుమలేష్, ఆల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ జన్నారపు జీవన్,హైదరాబాద్ అధ్యక్షులు కానుగంటి సురేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వేంపటి శ్రీకాంత్,రీసెర్చ్ స్కాలర్ నగేష్, బాబాన్న,ఓయూ ప్రధాన కార్యదర్శి రఘు,నాయకులు కొంద్ర కార్తీక్, మణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ హబీబుద్దీన్ జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హబీబ్ యువ సైన్యం

**యాచారం, జూన్ 18 (ప్రజాజ్యోతి):** తమ అభిమాన మాజీ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గ్రామంలోని పలువురు నాయకులు, ప్రజలు, హబీబ్ యువ సైన్యం సభ్యులు కోరారు. తమ్మలోనిగూడ గేటు వద్ద నిరిచ్ మండ్ హోటల్లో మండల పరిధిలోని కొత్తపల్లి మాజీ సర్పంచ్ పుట్టినరోజు వేడుకలు కేకుల కోతల్లో కేకల మోతల్లో మంగళవారం అట్టహాసంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికై ప్రజల సహకారంతో ఎన్నో సమస్యలు పరిష్కరించారని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ నిష్పక్షపాతమైన సేవలందించారని పేర్కొన్నారు. గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు, హబీబ్ యువ సైన్యం పాల్గొన్నారు.



# కడ్మూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

– విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులో నడపాలి

– ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు కడ్మూర్ రాములు



**చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి):** విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం బసు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు కడ్మూర్ రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతినిత్యం కడ్మూరు, కంకల్, దోసాడ, తాళ్ళపల్లీ గ్రామాల నుండి చేవెళ్ల, షాద్ నగర్ కు అనేక మంది విద్యార్థులు చదువుకోడానికి వెళుంటారని అన్నారు. విద్యార్థులకు అనుగుణంగా బస్సు సౌకర్యం లేక పోవడం వలన విద్యార్థులు ప్రతి రోజు నరకయాతన అనుభవిస్తున్నారు వారి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆటోలో ప్రయాణిస్తున్న షాద్ నగర్ డిపో నుండి కడ్మూర్ కి బసు సౌకర్యం కల్పించాలి కోరారు.లేని యెడల అని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో షాద్ నగర్ డిపో ముందు ధర్నా చేపడతామని ఆర్టీసీ అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

– మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న



**ఇబ్రహీంపట్నం, జూన్ 18 (ప్రజాజ్యోతి):** మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాలు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న డిమాండ్ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం మెమోరాండం అందజేశారు. స్వప్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి వంట చేసి పెడుతున్నారని కార్మికులు అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. గృహ లక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్.రు 500 లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలు శ్రీకారం చుట్టిందని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ ను సబ్సిడీ కి ఇవ్వాలని కార్మికులకు రూ 10 వేల వేతనం అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, చింతపట్ల ఎల్లేశ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్‌కు న్యాయం చేయాలి

– బిజెపి మహిళా మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమ సురేషన్ రెడ్డి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి** ఆశ వర్కర్స్ కు న్యాయం చేయాలని,ప్రతి నెల జాప్యం లేకుండా వేతనాలు ఇవ్వాలనీ సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఇర్రి ఉమా సురేషన్ రెడ్డి అన్నారు.ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ మంగళవారంఅదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఉమా సురేషన్ రెడ్డి మాట్లాడుతూఆశా వర్కర్స్ కి నెలా జీతాలు సరిగ్గా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు.ఆశ వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలన్నారు.ఆశ వర్కర్స్ తో ఎక్కువ పని చేపిస్తూ తక్కువ వేతనాలు ఇస్తున్నారని మండి పడ్డారు.వెంటనే ఆశ వర్కర్స్ కు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట భాగ్యలక్ష్మి, సుమతి, కళావతి, కుంకుమ రాణి, నర్సమ్మ, నాగజ్యోతి వినోద, మమత, సరిత పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ):** పట్టణంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలోని అమ్మవారిని మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి పట్నం సమర్పించుకొని బోనం ఎత్తి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కార్యనిర్వాన అధికారి కిషన్ రావు, అర్చకులు పరమేశ్వర్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురువాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలు, రైతులు అమ్మవారి దీవెనలతో సుభిక్షంగా జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

# మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

– యువత సద్వినియోగం చేసుకోవాలి – రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ):**హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డె న్ లో ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర యువజన సర్వీసు శాఖ పక్షాన సున్నా నుండి పీజీ వరకు చదివిన వారందరికీ ఉద్యోగాలు కల్పించడమే ముఖ్య లక్ష్యంగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 5 వేల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించబడతాయని అన్నారు. యువజన విద్యార్థి నాయకుడిగా వచ్చిన తర్వాత విద్యార్థి, ఉద్యోగ అవకాశాలకు సంబంధించి, వ్యవసాయ, విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యత కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జాబ్ మేళాలో ఉద్యోగం రాకుండా బయట దేశాలలో విదేశీ స్కిల్స్ ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని అక్కడ మంచి జీతాలు ఉన్న ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి నిరుద్యోగ యువత తరలిరావాలని ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పట్టణ శివారులో చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**హుస్నాబాద్ ప్రజాజ్యోతి** హుస్నాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన చెన్నూరి సమ్మయ్య (40) పట్టణ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం హుస్నాబాద్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హుస్నాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన చెన్నూరి సమ్మయ్య (40) పట్టణ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం హుస్నాబాద్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హుస్నాబాద్‌లో దారుణ హత్య



**హుస్నాబాద్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ):** హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నరసయ్య ఇంట్లో నిద్రిస్తూ ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి హత్య చేసినట్లు సమాచారం. స్థానికులు అందించిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ తోట మహేష్ పోలీస్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అనుమానాస్పదంగా మృతి చెందడంతో సిద్దిపేట జిల్లా నుండి క్లూస్ టీంతో విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అక్రమ కేసులు పెడుతున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

– ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై కొంతమంది పోలీసు అధికారులు అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు ఓ పార్టీకి తొత్తులుగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తెవొద్దని అన్నారు. ఈనెల 11 చిన్నకోడూరు మండలం పరిధిలో జరిగిన ఓ వృద్దురాలి మృతి కేసులో విచారణ సాగుతున్న తీరును తప్పుబట్టారు. ఈ కేసులో నింధితుడిగా ఉన్న చంద్రశేఖర్ పేరిట తనతల్లి (మృతి చెందిన వృద్దురాలు) 2022లోనే ఆస్తీ రిజిస్ట్రేషన్ చేసిందని ఆస్తీ తగాదాలు లేవన్నారు. ఆస్తీ విషయంలో దాయాదులు వివాదం కొనసాగుతుండగా ఆవిషయం కోర్టులో పరిధిలో ఉందన్నారు. ఇదిలా ఉంటే తనపై ఉన్న కక్ష్యతో కొందరు పోలీసులు తన అనుచరుడి వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ కేసు విషయంలో అనుమానాలు ఉన్నాయని థర్డ్ పార్టీ ఎంక్వైయిరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ దృష్టికి తీసుకెళ్లి నిష్పాక్షిక విచారణ జరిగే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరనున్నట్లు తెలిపారు. కేసులు చక్రధర్ గౌడ్ కు కొత్తకావని చట్టప్రకారం ఎదుర్కొవడానికి సిద్దంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య

– ఎంపీడీవో ఆఫీసు ముందు ధర్నాను జయప్రదం చేయండి



**యాచారం, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఎంపీడీవో కార్యాలయం ముందు నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య కోరారు. సింగారంలో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనుల సందర్శనతో పాటు కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. 8 వారాలుగా కూలీలకు డబ్బులు రాకపోవడంతో కనీస అవసరాలు తీరక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని అన్నారు. ఎన్నికల కన్నా ముందు డబ్బులు విడుదల చేసి ఎన్నికలయ్యాక డబ్బులు విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. కూలీలకు చేసిన పనికి తప్పకుండా పే స్లిప్పులు ఇవ్వాలని అడగగా కొంతమందికి మాత్రమే పే స్లిప్పులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాల కల్పన తీరు అంతంత మాత్రంగానే ఉందన్నారు. కూలీల సమస్యల పరిష్కారం కోసం ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# పిల్లలను పనికి కాదు బడికి పంపండి

– దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట జూన్ 18 (ప్రజా జ్యోతి):** తుక్కాపూర్ గ్రామ తుర్కకాశ గుడిసెల్లో పర్యటించిన చెరుకు మంజూరు ఆయిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తికావాలి మంచినీటి సమస్య పరిష్కారానికి నూతన బోర్ మోటర్ అందజేత బడి ఈడుకు వచ్చిన పిల్లలందరినీ పనులు చేయడానికి కాకుండా బడికి పంపి విద్యానందించేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని కాశగుడిసెల కాలనీ లో మంగళవారం చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశగుడిసెల కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి లోకసభ ఎన్నికలకు ముందే 40 వేల నీటి సామర్థ్యం గల ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణం కోసం 30 లక్షలు, బోర్ మోటర్ కోసం 2 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం 5 లక్షల మంజూరు చేశామని, ఇంకా కొన్ని రోడ్లు కావాలని కాలనీ ప్రజలు తనను కోరడం జరిగిందని వాటి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనరసింహ, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ ల సహకారంతో మరో 15 లక్షల నిధులు మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన టాంక్ నిర్మాణం అయ్యేవరకు నీటి ఎద్దడి తీర్చాలని కోరగా తొగుట ఎంపిపి గాంధారి లతా నరేందర్ రెడ్డి ఎంపిపి నిధుల నుండి 40 వేల విలువగల నూతన బోర్ పంపు ఇప్పించడం జరిగిందని తెలిపారు. కాలనీ వాసులు వారి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో సీజనల్ వ్యాధులు ప్రభాలి అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుర్కకాశ గుడిసెల కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని, అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని హామీ ఇచ్చారు. గతంలోనే తొగుట మండలంలో పలు అభివృద్ధి పనులకు సుమారు 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని వాటిని త్వరితగతిన పూర్తి చేస్తే మరిన్ని నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతా నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కోర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి కనకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, నాయకులు విజయ పాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగల సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బి. స్వామి, గోపాల్, లింగాల స్వామి, మోదిన్, అమీర్, సాహు హుస్సేన్, బాబా, గోరేమియా తో పాటు తదితరులు పాల్గొన్నారు .

# నేడు మండలంలో మంత్రుల పర్యటన

– ఎంపీపీ నూతన భవనం ప్రారంభిచనున్న మంత్రి దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ

– లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్



**కొల్చారంప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొల్చారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ భవన ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులకు మంత్రులు దామోదర రాజనర్సింహ కొండా సురేఖ లు శంకుస్థాపన చేస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ తెలిపారు . ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ జిల్లా ఇన్చార్జ్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,లు హాజరవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా కొల్చారం మండల కేంద్రం నుండి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ వరకు విద్యార్థుల ద్వారా ర్యాలీ మొదలుకొని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని అలాగే స్కూల్లో మంత్రివర్యుల చేతుల మీదుగా బుక్స్ ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. నూతనంగా నిర్మించబడిన మండల పరిషత్ కార్యాలయాన్ని ఇన్చార్జ్ మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకొని . అక్కడే ఏర్పాటు చేసిన సమావేశ మందిరంలో కొల్చారం మండలానికి మంజూరైన 40 కళ్యాణ్ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆనంతరం పోతంశెట్టిపల్లి గ్రామానికి మంజూరైన హై లెవెల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేయడంజరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, మాజీ శాసనసభ్యులు చిలుములమదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి, కొల్చారం మండలం ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసిలు.నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ లోని అన్ని మండలాల అధ్యక్షులు. కొల్చారం ఎంపీడీవో ఎమ్మార్వో ఎంఈఓ వివిధ హోదాలో ఉన్న అధికారులు. ప్రజా ప్రతినిధులు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొంటున్నారని అన్నారు.

# ప్రజా ఆరోగ్య వ్యవస్థలో నాణ్య మైన ఆరోగ్య సంరక్షణ ప్రమాణీ కరణ

## రచయితలు – డాక్టర్ జేఎన్ శ్రీ వాస్తవ, డాక్టర్ కే మదన్ గోపా ల్, డాక్టర్ స్వర్ణిక పాల్, డాక్టర్ అభయ్ దహియ

హైదరాబాద్ జూన్ 18, (ప్రజా జ్యోతి)

అందరికీ సమగ్ర ఆరోగ్య సంరక్ష ణ అందాలనే సంకల్పంతో చేప ట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్ర మం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం). ఆరోగ్య సంరక్ష ణ రంగంలో మౌలిక సదుపా యాలను పటిష్టపర్చడం, మా నవ వనరుల అభివృద్ధి, అత్య వసర వైద్య పరికరాలు, ఔష ధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవడంపైన ప్రధానంగా ఎన్‌హెచ్ఎం దృష్టి సారిస్తుంది. ముఖ్యంగా గిరిజన, వెనుకబడి న ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరి స్తుంది. ఈ ప్రయత్నాలన్నీ ప్రజా ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందు కు, ఆరోగ్య సేవలు ప్రతి పౌరు డికి అందుబాటులోకి తెచ్చేం దుకు భారతదేశ అంకితభావా న్ని ప్రతి బింబిస్తున్నాయి. ప్ర ణాళికబద్ధమైన కార్యక్రమాల ద్వారా జనాభా స్థిరీకరణ, మా తృ, శిశు, పిల్లల ఆరోగ్యం, అం టువ్యాధులల నివారణ వంటి వేర్వేరు కీలక సూచికల్లో భారత్ గణనీయంగా మెరుగుపడింది. ఈ సూచికల్లో ప్రపంచ సగటు తో పోల్చినప్పుడు భారత్‌లో ఎక్కువ శాతం తగ్గుదల నమో దైంది. ప్రత్యేకంగా మాతా, శిశు మరియు ఐదేళ్ల లోపు పిల్లల మరణాల రేటు ప్రపంచ సగటు తగ్గుదల కంటే భారత్ ఎక్కువ తగ్గుదలను నమోదు చేసింది. అయినప్పటికీ, పెరుగుతున్న జనాభా, కొత్త జబ్బులు దేశ ఆరోగ్య వ్యవస్థకు ఎప్పుడూ సవాల్‌గానే మారాయి. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల బలోపేతం, నాణ్యత పెంపు, ప్రణాళికబద్ధ మైన కార్యక్రమాలు చేపడుతు న్నప్పటికీ మౌలిక వసతుల లే మి, ఆరోగ్య రంగంలో మానవ వనరులు(హెచ్‌ఆర్‌హెచ్) త క్కువగా ఉండటం వంటి అంశా ల కారణంగా ప్రజా ఆరోగ్య స దుపాయాలను సద్వినియోగం చేసుకోకపోవడం, సరైన చికిత్స అందకపోవడం, అసురక్షిత చికి త్స, రోగ నిర్ధారణ జరగకపోవ డం, అగౌరవంగా సేవలు అం దించడం వంటి సవాళ్లు ఎదుర వుతున్నాయి. ఈ సవాళ్లు అకా ల మరణాలు, అనారోగ్యం, వ్య క్తులపై ఆర్థిక భారం, ప్రజా ఆరో గ్య సంరక్షణ వ్యవస్థలపై అపన మ్మకానికి కారణవ-ుతున్నా యి. వీటిని గుర్తించిన కేంద్ర వై ద్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ సవాళ్లకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించేం దుకు, సమయానుగుణంగా స్పందించేందుకు బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాల్లో ఒకటి భారతీయ ప్రజా ఆరోగ్య ప్రమాణాలు(ఐపీహెచ్ఎస్), 20 22 ను సవరించడం, దీని ద్వా రా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ స్థాయిలను వసతుల ఆధారంగా నవీకరించ డం, మొత్తం ప్రజా ఆరోగ్య వస తుల్లో ఆరోగ్య సంరక్షణ అందిం చే వ్యవస్థను నవీకరించడానికి ఐపీహెచ్ఎస్ ఒక సమగ్ర ప్రణా ళికను అందిస్తోంది. అవసరమై న(కనిష్ట), సాధించదగిన (కా వాల్సిన) సేవలకు సంబంధించి ఐపీహెచ్ఎస్ మార్గదర్శకాలు చాలా కీలకంగా మారాయి. దీని ప్రకారం కచ్చితమైన ఆరోగ్య సంరక్షణ అందించేందుకుందు గానూ ప్రతి స్థాయిలోని ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు కనీస వైద్య సేవలను అందించాల్సి ఉంటుంది. వైద్య సదుపాయా లు, పరికరాలు, ఔషధాలు, పరీ క్షలు, మానవ వనరులు వంటి అంశాల్లో ప్రణాళిక రచించుకు నేందుకు, అందేలా చూసేందు కు, నమ్మకమైన సేవలు అందిం చేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలి త ప్రాంతాలకు ఈ మార్గదర్శకా లు ఉపయోగకరంగాఉన్నాయి.

ఆరోగ్య సేవలు అందించడంలో జాతీయ లక్ష్యాలను సాధించ డం కోసం బహుముఖంగా పని చేయడం ఐపీహెచ్ఎస్ ప్రధాన లక్ష్యం. సమాయానుగుణంగా ఆరోగ్య సేవలు అందించే సదు పాయాల కల్పనకు జనాభా ని బంధనలను నవీకరించడం ద్వారా వైద్య సదుపాయాలు అందుబాటులోకి తేవడంపై ఐ పీహెచ్ఎస్ ప్రధానంగా దృష్టి సారించింది. రోగికి స్నేహపూర్వ కంగా, గౌరవప్రదంగా వైద్య సేవ లు అందించడం, ఆర్థిక భారం తగ్గించడం కోసం తగు మార్గద ర్శకాలు ఐపీహెచ్ఎస్‌లో ఉన్నా యి. ఒకవైపు అన్ని ప్రజా ఆరో గ్య సదుపాయాల్లో అందాల్సిన వైద్య సేవలకు సంబంధించి ఐపీహెచ్ఎస్ తగు మార్గదర్శ కాలను నిర్దేశించగా మరోవైపు కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇదే సమయంలో వైద్య సేవల్లో నాణ్యత పెంచడానికి, అసురక్షిత, తప్పుడు వైద్యాన్ని ని యంత్రించడానికి ప్రాధాన్యత ని ఇస్తోంది. నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్ క్యూఏఎస్)ను రూపొందించి, అమలు చేయడం ద్వారా సుర క్షితమైన, రోగి కేంద్రక వైద్య సేవ లు అందించడమే కాకుండా త గు నాణ్యత కచ్చితంగా ఉండే లా చూసుకుంటున్నది. ఆరోగ్య సంరక్షణ సేవల్లో లోపాలు అర్థం చేసుకోవడం, మెరుగుపర్చడా నికి ఎన్‌క్యూఏఎస్ అవకాశం ఇస్తున్నది. ప్రజా ఆరోగ్య వస తుల్లో నాణ్యత అనేది చాలా కీలకమైన అంశం. ఇది నేరుగా రోగుల రక్షణ, సంతృప్తిపై ప్రభా వం చూపిస్తుంది. మొత్తం సమా జ ఆరోగ్యాన్ని పెంపొందించడం తో పాటు రోగుల అనుభవాల ను మెరుగుపర్చడంతో పాటు వైద్య సేవల ఖర్చును తగ్గిస్తుం ది. ప్రజా ఆరోగ్య సంరక్షణ సదు పాయాల్లో ప్రామాణికమైన సేవ లు అందుబాటులో ఉ ంటాయ నే ధీమా ప్రజల్లో ప్రజా ఆరోగ్య సేవలపై నమ్మకం పెంచుతుంది. రోగులు రావడం పెరుగుతుంది. ఎన్‌క్యూఏఎస్ అమలు చేయ డం ద్వారా ప్రజా ఆరోగ్య సంరక్ష ణ సదుపాయాలు నిబంధనల మేరకు ఉండటం, అగ్ని ప్రమా దాల నుంచి సురక్షితంగా ఉండ టం వంటి అంశాలకు కూడా పూచీగా ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ సేవల్లో నాణ్యత ద్వా రా రోగులకు వారి నేపథ్యం, ఇతర అంశాలతో సంబంధం లేకుండా ఎలాంటి అసమాన తలు లేకుండా అందరికీ సమా నమైన సేవలు అందుతాయనే భరోసా దక్కుతుంది. అందరికీ సులభతర జీవన పరిస్థితులు ఉండాలని, సామాజిక న్యా యం అందాలని, సమాన వైద్య సేవలు దక్కాలనే ప్రభుత్వ భావనకు ఇది చాలా కీలకం.

ఇటీవలి మహమ్మారి నుంచి పాఠాలు నేర్చుకుంటూ భవిష్య త్తులో ప్రజా ఆరోగ్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేలా భారత ప్రజా ఆరోగ్య వ్యవస్థలకు ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీ ఎం–ఏబీహెచ్ఐఎం) రూపంలో జాతీయ స్థాయిలో మౌలిక వస తుల మద్దతు లభిస్తోంది. ప్రధా నంగా మౌలిక వసతులు, పర్య వేక్షణ చర్యలు, అందుబాటులో సేవలు, సమర్థత, సేవల్లో నా ణ్యతతో పాటు ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ (ఐపీహెచ్ ఎల్) ద్వారా లాబొరేటరీ సదు పయాలు కల్పించడం అనే అం శాలకు ప్రాధాన్యతను ఇస్తూ పీ ఎం– ఏబీ హెచ్ఐఎంకు రూపక ల్పన చేశారు. ఈ ల్యాబొరేటరీ లు కచ్చితమైన, నమ్మకమైన పరీక్షా ఫలితాలను ఇవ్వడమే కాకుండా జిల్లా, ఉప జిల్లా స్థా యిలో సమర్థవంతమైన వైద్య పరీక్షలు, పర్యవేక్షణ సేవలు అందిస్తుంది. ఇది భారత్‌ను ప టిష్టమైన ఆరోగ్య వ్యవస్థ దిశ గా అడుగు ముందుకు వేయిం చింది. భౌగోళికంగా విశాలమైన, భిన్నమైన పరిస్థితులు కలిగిన దేశంలో ప్రత్యేకమైన ప్రాంతీయ ఆరోగ్య సవాళ్లు ఉంటాయి. అ యినసప్పటికీ భారతప్రభుత్వం సురక్షితమైన, రోగ కేంద్రక, సమ యానుగుణ, సమర్థ, సమాన, నాణ్యమైన వైద్యసేవలు అంది స్తున్నది. మొత్తంగా చూస్తే ఆరో గ్య సేవలు నిర్దేశిత పద్ధతిలో, అన్ని స్థాయిలకు అందేలా మా ర్చడం, భవిష్యత్తుకు దారి చూ పేలా ఐపీహెచ్ఎస్ మార్గదర్శకా లు ఉన్నాయి. ఒకే రకమైన ప్ర మాణాలను నిర్దేశించడం, అమ లయ్యేలా చూడటం ద్వారా ఆ రోగ్య సేవలు అందరికీ, ము ఖ్యంగా పేద, అట్టడుగు వర్గాల జనాభాకు అందుబాటులో, సర సమైన, గౌరవప్రదమైన వైద్య సే వలు అందేలా ఐపీహెచ్ఎస్ లక్ష్యాలు ఉన్నాయి. దీనికి స మాంతరంగా ప్రజా ఆరోగ్య స దుపాయాల్లో నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ అమలు వల్ల ప్రజా ఆరోగ్య సేవల్లో నా ణ్యత పెరిగింది. సురక్షిత, సమ ర్థవంతమైన, రోగ కేంద్రక సేవ లు అందించడం వల్ల రోగులు మంచి అనుభవాలను పొందగ లుగుతున్నారు. మరింత సమ ర్థవంతమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ రూపుదిద్దుకుంటోంది. ఈ కార్యక్రమాలు ఆరోగ్య ఫలి తాలను మెరుగుపరిచేందుకు దోహదపడటంతో పాటు నిరో ధించగల జబ్బుల భారాన్ని తగ్గి స్తున్నాయి. ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై విశ్వాసాన్ని, ఆధారాన్ని పెంచుతున్నాయి.

# అంబులెన్స్ లోనే సాధారణ ప్రసవం

## 108 సిబ్బందిని అభినందించిన వైద్యులు, కుటుంబ సభ్యులు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి): పురుటి నొప్పులతో బాధపడుతున్న మహిళను జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలిస్తున్న సమయంలో సాధారణ ప్రసవం జరిగి ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మంగళవారం ఊట్కూర్ మండలంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలం పెద్దపొర్ల గ్రామనికి చెందిన సంగీతా అనే మహిళ తన రెండవ కాన్పులో పురుటి నొప్పులు ఎక్కువగా రావడంతో ఆశావర్కర్ ధన్వాడ 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఆ గర్భిణీ స్త్రీని నారాయణపేట జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలిస్తున్న క్రమంలో ఊట్కూర్ చెక్ పోస్ట్ దగ్గరకు రాగానే సంగీతా అంబులెన్స్ లోనే సాధారణ ప్రసవం జరిగి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.. అనంతరం 108 సిబ్బంది తల్లి, బిడ్డను నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఆస్పత్రిలో తల్లి బిడ్డని పరీక్షించిన వైద్యులు ఇద్దరు క్షేమంగా ఉన్నారని తెలిపారు. సమాచారం ఇచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తమ వృత్తికి న్యాయం చేసిన 108 సిబ్బంది ఈఎంటి భరత్, పైలట్ ఆసిఫ్ లను ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు మరియు వారి బంధువులు అభినందించారు.



# హరీష్‌ను కెసిఆరే కాదు.. ప్రజలు కూడా నమ్మరు

## పొర్లు దండాలు పెట్టినా కెసిఆర్ దగ్గరకు చేరదీయడు

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శలు

యాదగిరిగుట్ట,జూన్18: బీఆర్ఎస్ నాయకులు చేసిన పాపాలని కడుక్కుంటూ.. ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హరీష్ రావు గతంలోనే తెలంగాణా ప్రజలను మోసం చేసినట్లు మళ్ళీ చేస్తా అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. నువ్వు పొర్లు దండాలు పెట్టిన మీ మామ నిన్న పార్టీ అధ్యక్షుడు నీ చేయరని, సలహాలు,సూచనలు చేయండి కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకరిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మీ పార్టీ నీ బీజేపీ లో మెర్జ్ చేయడం తప్ప, బీఆర్ఎస్ బతికే పరిస్థితి లేదన్నారు బీర్ల ఐలయ్య. ఆగష్టు 15 లోపు,ఋణ మాఫీ చేయడానికి అధికారులు సిద్ధం చేస్తున్నారని, తెలంగాణా రాష్ట్రం లో ప్రజా పాలనా కోరుకొని కాంగ్రెస్ కి పట్టం కట్టారని ఆయన మండిపడ్డారు. హరీష్ రావు మాటల తీరు చూసి ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారని, బీఆర్ఎస్ పార్టీ నీ ప్రజలు ఇంట్లో కూర్చో పెట్టిన బుద్ధి రావట్లేదని, ప్రజలు ప్రతి పక్ష హోదా లో మిమ్మల్ని కూర్చొపెట్టిన ఇంకా సిగ్గు వస్తలేదన్నారు బీర్ల ఐలయ్య. మీరు చేసే చౌక బారు విమర్శలు ప్రజలు గమనిస్తున్నారని, మీరు రోజు మీడియా ముందుకు వచ్చి మాట్లాడకపోతే మీ మామ ఏమైనా అనుకుంటారని మీడియా ముందుకు వచ్చి ప్రభుత్వం మీద బురద జల్లే మాటలు మాట్లాడుతున్నారా అని ఆయన మండిపడ్డారు. గెలిచిన 100 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి,టబఇ నోటిఫికేషన్,గ్రూప్స్ నోటిఫికేషన్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.

